

2వ పేజీలో...

## 20న ట్రంప్ అధ్యక్ష

# బాధ్యతలు

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు
- భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజర్
- టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం

**వాషింగ్టన్,జనవరి15 :** అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైటెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి.

- రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా
- కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు



## మోహన్ భగవత్ వ్యాఖ్యలు.. దేశద్రోహం కిందకే

# వస్తాయి

**న్యూఢిల్లీ, జనవరి15 :** అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది.

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో

# భారీ అగ్నిప్రమాదం

### షెడ్‌లో నిల్వ చేసిన పత్తి బస్తాలు దగ్ధం

రైతుల పండుగ కనుమ వేళ ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. 15వ తేదీ రాత్రి సమయంలో మార్కెట్ యార్డ్ షెడ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.





2వ పేజీలో...

## బీఆర్ఎస్ కాదు..

### గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు

# బీఆర్ఎస్ఎస్..

# నౌకాదళం మరింత బలోపేతం



- అత్యాధునిక అస్త్రాల జోడింపు
- యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు.

2వ పేజీలో...



## కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో

# చుక్కెదురు

- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

**న్యూఢిల్లీ, జనవరి15 :** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు.



# నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్

- ఏర్పాటుకు సహకరించాలని కేంద్రమంత్రులకు
- మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



### 21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక
### జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి

# రైతుభరోసా, తదితర పథకాల అమలు

2వ పేజీలో...



మొదటిపేజీ తరువాయి...

అలాగే అరెస్ట్ చేయడం కూ డా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షం లో ఉన్నారని ఆయన తరపు న్యాయ వాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తా ము జోక్యం చేసుకోలేమంటూ పిటి ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ఫ్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్

మొదటిపేజీ తరువాయి...



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి15: ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

# 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి...

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

# బీఆర్ఎస్ కాదు..బీఆర్ఎస్ఎస్..

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి15 : బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్య్ర విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్య్ర సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

# నౌకాదళం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి...






ముంబయి, యదార్థవాది ప్రతినిధి, జనవరి15: భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ



వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి...

ఖమ్మం, జనవరి15 : రైతుల పండుగ కనుమ వేళ ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. 15వ తేదీ రాత్రి సమయంలో మార్కెట్ యార్డ్ షెడ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లో వ్యాపించడంతో షెడ్‌లో నిల్వచేసిన పత్తి బస్తాలు తగలబడ్డాయి. మంటలు ఉవ్వెత్తున ఎగసిపడటంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఫైరిరజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటనలో దాదాపు మార్కెట్ గోడౌన్?లో నిల్వ ఉంచిన 400 పత్తి బస్తాలు మంటల్లో దగ్ధం అయినట్లు సమాచారం. ఖరీదు చేసిన పత్తి మంటల్లో కాలి పోవడంతో పత్తి వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారాం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి.. అగ్ని ప్రమాదానికి గల కారణం ఏంటన్న దానిపై ఆరా తీస్తున్నారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది తెలియాల్సి ఉంది. అగ్ని ప్రమాదం జరగడంతో మార్కెట్?కు వచ్చిన రైతులు భయాందోళనకు గురి అయ్యారు.



# తిరుగు ప్రయాణంలో నగరవాసులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి15: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి జిల్లా పరిధిలోని పంతంగి టోల్‌ఎ÷-లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్‌ఎ÷-లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపు వాహనాలను అనుమతిస్తున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఏపీ వ్యాప్తంగా ప్రయాణ ప్రాంగణాల్లోనూ రద్దీ పెరుగుతోంది. సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగుపయనమవడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు 116 అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని.. సాధారణ ఛార్జీలే వసూల చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది.

# కమ్మని విందుల కనుమ పండుగ ఎక్స్ వేదికగా బాబు శుభాకాంక్షలు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి15 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కమ్మని విందుల కనుమ పండుగ అందరి కుటుంబంలో సంతోషం నింపాలని ఆకాంక్షించారు. రైతుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని ఈ పర్వదినం మనకు బోధిస్తుందని చెప్పారు. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనదని పేర్కొన్నారు. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వివరించారు. తెలుగు ప్రజలకు ఏపీ మంత్రి లోకేశ్ కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైందని చెప్పారు.

సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉ త్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి. చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ పక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది.అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవానానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాళ్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

## రామగుండం అభివృద్ధి దిశగా..

# ఆపరేషన్ పోచమ్మ

### అభివృద్ధికి శ్రీకారం చుట్టిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: రామగుండం నియోజకవర్గం గత పాలకుల తో పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారు. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రామగుండం అభివృద్ధి కోసం పనులు చేసుకుంటూ పోతున్నారు. **ఆపరేషన్ పోచమ్మ:** మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అక్రమంగా కొందరు బడా నాయకులు అధికార బలంతో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా రూములను వేసి కిరాయిలు వసూలు చేస్తున్నారు. ఆపరేషన్ పోచమ్మ పేరుతో రామగుండం ఎమ్మెల్యే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు రాత్రి అక్రమ కట్టడాలను కూల్చి వేశారు. అక్రమ కట్టడాల కూల్చడం పట్ల రామగుండం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రామగుండంలో ముగ్గురు బడా నాయకులు అక్రమ రూములను కూల్చి వేయడం పట్ల రామగుండం ప్రజలు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

**300 కోట్లతో రామగుండం అభివృద్ధి దిశగా:** 300 కోట్లతో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా రామగుండం ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆర్సిఓ క్లబ్ నుండి సింగరేణి కోటర్స్ ను తొలగించడం కాకుండా తొలగించిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులో కోల్పోయిన వారికి షాపులు కేటాయించడానికి పూనుకున్నట్లు సమాచారం. ఆర్ సి ఓ క్లబ్ నుండి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు 100 ఫీట్ల రోడ్డు, కళ్యాణ్ నగర్,లక్ష్మీ నగర్ లోని స్థలం వెసులుబాటు గల్లీల ఆధారంగా కొన్ని కొన్ని ఏరియాలో 60 ఫీట్లు 80 ఫీట్లు చేసే ఆలోచన ఉన్నట్టు సమాచారం. అలాగే బుకోళ్ల షాపులు కూడా తొలగించే ఆలోచనలో ఉన్నట్లు ప్రజలనుకుంటున్నారు. అశోక్ నగర్ మసీదు దగ్గర నుండి రీగల్ షూ మార్ట్ వరకు 100 రోడ్డు, గణేష్ నగర్ నుండి నేరుగా లక్ష్మీ నగర్ వరకు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరాలు పరిస్థితిలో హాస్పటల్లో అంబులెన్స్ వెళ్లడానికి 100 నుండి 80 రోడ్డు వేయడానికి పూనుకున్నారు. అలాగే ముఖ్యంగా లక్ష్మీ నగర్, ప్రధాన చౌరస్తా, కళ్యాణ్ నగర్ వరకు రోడ్లు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రామగుండంలో 50 డివిజన్లో డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలతో అభివృద్ధి శ్రీకారం. **రామగుండం అభివృద్ధికి సహకరిస్తాం:** రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక నాయకులు వ్యాపారస్తులు, న్యాయవాదులు, రామగుండం నియోజకవర్గం ప్రజలు ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని అంటున్నారు. అలాగే షాపులు కోల్పోయిన వారికి కొత్తగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

### -రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి..

### -కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: 'కాళేశ్వరం - మంథని-రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాకేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను మంత్రి శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించారు.'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

కొత్తబైల సృష్టిస్తుంది 1982లో సమాజం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎంతోమంది పట్టణ అధ్యక్షులుగా ఉన్న వారు ఎలాంటి సమాజ బైలపై కానీ ఇలాంటి ఆక్షేపణలు లేకుండా నేటి వరకు సమాజ అభివృద్ధికి పాల్పడ్డారు.. కానీ నేడు కొత్తబైల పెట్టి అందులో సభ్యత్వం ఉన్న ఓటర్ ను కావాలని తీసివేయాలని జిల్లా నాయకత్వం చూస్తోంది ఎందుకు ఉదాహరణగా దేశంలో ఇక్కడ లేని నిబంధన సిద్దిపేట పట్టణంలో అమలు చేసేందుకు ఆధార్ కార్డు ఎక్కడ ఉంటే అక్కడనే పద్మశాలి సమాజం సభ్యత్వం ఉండాలని కొత్త నిబంధన తెస్తోంది.. దేశం కంప్యూటర్ యుగంలో నడుస్తున్నా సిద్దిపేట లో మాత్రం అందుకు అనుగుణంగా నడవలేక పోతుంది.. కొంతమంది సమాజాభివృద్ధి కొరకు సభ్యత్వం తీసుకున్న వారికి ఓటు హక్కు ఉన్న వారిని తీసేయడంతో.. కొంతమంది పద్మశాలి సమాజ అభివృద్ధికి ఇచ్చిన దాతలకు మాజీ సమాజా అధ్యక్షులు పట్టణ సభ్యత్వం ఇచ్చరు.. నేడు వారికి ఓటు హక్కు లేకపోవడంతో మేము సమాజానికి ఇచ్చిన రూపాయలు కావచ్చు, లేదా వస్తువు పైన కావచ్చు అవి దాతలు అడిగి ఆస్కారం ఉందని పలువురు పెద్దలు అంటున్నారు.. ఇది కొంతమంది కన్నైగల్లో మాత్రమే జరుగుతున్నట్లు పట్టణ పద్మశాలి కులస్తులు అనుకుంటున్నారు.. ఇది ఇలా ఉండగా జిల్లా నాయకత్వం పదవుల కోసవే తాపత్రయం తప్ప, జిల్లాలో సొంత భవనం సమకూర్చుకోలేని జిల్లా నాయకత్వం ఎందుకు ఉందని పలువురు చర్చించుకుంటున్నారు..

## మాజి ఆర్మీ సైనికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: రామగిరి మండలం సెంట్రింగ్ కాలనీలో మాజీ సైనికులను లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సైనికుల దినోత్సవం సందర్భంగా సెంటినరికాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేశ మాజి ఆర్మీ సైనికులకు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఒసిపి 2 ప్రాజెక్టులో పనిచెస్తున్నా మాజీ సైనికులు కోట రవీందర్ రెడ్డి,మదన్ ప్రసాద్, కసిం ,దర్మెందర్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మాట్లా డుతూ మనం ఈరోజు ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నామంటే దానికి కారణం భారత సైనికులు, 24 గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, కాశ్మీరు మంచును, మేఘాలయా వర్షాలను లెక్కచేయకుండా దేశరక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడుతారు. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుగడ్డల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తున్నారు. వారి గౌరవించాటం మన బాధ్యత అని తెలిపారు.మాజి ఆర్మీ సైకులను ఆర్మీ డే సందర్బంగా మమ్ములి సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమంలో ఓ సి పి 2 సంక్షేమ అధికారి ప్రీతి, గంట రమణారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్లంకీ రామారావు,మేకల మారుతి యాదవ్,పరాంకుశం శ్రీనివాస చారి మరియు కార్మిక సంఘ నాయకులు ఎంఆర్సీ రెడ్డి, రామిడ్ల మనోహర్, సంతోష్,సదానందం,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి 25 వేల రూపాయలు అందజేత

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: రామగిరి సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి రేండ్ల కుమారస్వామి శారద దంపతులు 25 వేల రూపాయలను అందజేశారు.రామగిరి మండలం సెంటినరీ కాలనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లక్ష పసుపు కొమ్ముల కుంకుమార్చన పూజలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రేండ్ల శారద కుమారస్వామిలి దంపతులు.పూజ కార్యక్రమాలు అనంతరం రేండ్ల శారద కుమారస్వామి దంపతులను వారు చేసిన సేవలకు గుర్తుగా (అనగా ప్రతి శుక్రవారం నిత్య ప్రసాద వితరణ చేస్తున్నారు.) ఆలయ ఇంచార్జ్ దొంతుల సురేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కల్వచెర్ల ఆర్యవైశ్యులు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి గర్భగుడిలో ఒక ఏసీ కావాలి అని అడిగిన వెంటనే స్పందించి 25,000-00రూపాయలుఆలయ కమిటీ సభ్యుల కి ఇవ్వడం జరిగింది. రేండ్ల శారద కుమారస్వామి ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో మరియు వారు ఎంచుకున్న రంగంలో అన్నింట విజయం సాధించాలని ఆ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రావికంటి గుండయ్య , జనరల్ సెక్రెటరీ బెజవాడఅశోక్, ఉపాధ్యక్షులు గుండ శంకరయ్య జిల్లా ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నలమాను ప్రభాకర్ ఇంచార్జ్ దొంతులసురేష్ , సలహాదారులు గుండశ్రీనివాస్ , ఆలయపూజారి విజయశర్మ పాల్గొన్నారు





మిర్యాలగూడ, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 15 : డబ్బు సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని ప్రతి పేదింటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందేలా ' మన ఊరు - మన ఎమ్మెల్యే పేరిట ' వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తనకు కలిసి వచ్చిన సెంటిమెంట్ వేములపల్లి మండలంలోని ఆమనగల్లు రామ లింగేశ్వర స్వామి దేవాలయం లో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కల్సి ఆవిష్కరిం చారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ కాన్వాయ్ తో బయలుదేరిన ఎమ్మెల్యేకు ఆమనగల్లులో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికాయి. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లతోపాటు, తన సొంత ఖర్చులతో పేదల కోసం వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మన ఊరు మన ఎమ్మెల్యే విధివిధానాలను రెండు రోజుల్లో వెల్లడిస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయంగా ఉన్నానని, డబ్బులు సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. తన తల్లి అకాల మరణం వలన గతంలో చేసిన కొన్ని సేవా కార్యక్రమాలకు విరామం పెట్టాల్సి వచ్చిందని దీనిని సాకుగా చూపుతూ కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. గతంలో ఆగిపోయిన ఈశ్వర బంధం కార్యక్రమం శివరాత్రి పర్వదినం నుండి పునః ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని కుల మతాలు రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి మేలు జరిగేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు జరిగేలా తాను కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత అవసరాలు, పంచాయతీలు తన వద్దకు తీసుకురావద్దని కోరారు. పేదలకు మేలు జరిగే పనులు ఏమున్న చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల కోసం 24 గంటలు తాను ముందుండి పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గ్రామ గ్రామాన పర్యటించి సమస్యలను గుర్తించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపే ధ్యేయంగా సమిష్టిగా పనిచేయాలని కోరారు. అభివృద్ధి పనుల్లో తెలంగాణ రాష్ట్రానికి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని దిక్సూచిలా చేసేలా సమిష్టిగా తనతో కలిసి రావాలని కోరారు. పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, బెజ్జం సాయి, పగిడి రామలింగయ్య యాదవ్, మిర్యాలగూడ మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్, చల్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 15 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల శనిగరం గ్రామానికి చెందిన టైలర్స్ యూనియన్ సభ్యులు బిట్ల కిషన్ తండ్రి బిట్ల కనకయ్య అకాలమరణం చెందడంతో బుధవారం వారి కుటుంబసభ్యులను టైలర్స్ యూనియన్ పరామర్శించి యూనియన్ అధ్వర్యంలో 50 కిలోల బియ్యం 15 కిలోల నూనె వితరణ చేసి వారి కుటుంబసభ్యులను సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మోగిలిపాలెం కృష్ణంరాజు,ప్రధాన కార్యదర్శి బోగ ఆంజనేయులు కోశాధికారి తుమ్మరాజు,కార్యదర్శి మెరుగు కనకరాజు, పొలవేని వెంకట్,సంగమహేష్,పొగుల భాస్కర్,అరెపల్లి వెంక్కన్న,కొత్తూరి శ్రీనివాస్, పిడిశెట్టి లక్మన్,చేప్యాల శ్రీనివాస్, చేర్యాల వెంకటేశం, రాపర్తి కనకరాజు (జనార్దన్ రేగులపల్లి), తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతుల కాల సాకారం



రామాయంపేట, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 15 : 2019 లో ధర్మపురి అరవింద్ ఎంపీ ఎలక్షన్లో భాగంగా పసుపు బోర్డు నిజాంబాద్ జిల్లాకు ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ తో నిజామాబాద్ ఎన్నికలలో భారి మెజారిటీ తో ఘన విజయం.. అందుకు అనుగుణంగా 2023 అక్టోబర్ 1 మహబూబ్ నగర్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారని, రెండు రోజుల తర్వాత జాతీయ భారీ పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రివర్యులు పీయూస్ గోయల్ తెలంగాణలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు జాతీయ పసుపు బోర్డును కేటాయిస్తూ గెజిట్ విడుదల చేయడం, మంగళవారం జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా పల్లె గంగారెడ్డి ని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయడం చాక చాక జరిగిందని, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా రైతుల చిరకాల స్వప్నం నేరవేరడంతో బిజెపి నాయకులు, పసుపు రైతులు ఆనందం వేక్తం చేసిన మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ.. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల అక్కడి రైతులకు ఆదాయం రెట్టింపు అవుతుంది అదేవిధంగా అధునాతన వంగడాలు లభించడం జరుగుతుందని, తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో ఎంపీ ధర్మపురి అరవింద్, కేంద్ర మంత్రిబండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషి అభినందనీయం.. పసుపు బోర్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ బిజెపి రాష్ట్ర నాయకులు వెలుముల సిద్ధరాములు మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, వెల్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు

-మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం

-ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారుల ఎంపిక

-జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, హౌసింగ్ పీడీ మాణిక్యం తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న లినాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్ల (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలని, ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే ఆమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలని, అర్బన్ లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లాలోని, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



ముంబాయి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : రాష్ట్రంలో పెరుగుతున్న వాహనాల రద్దీని అరికట్టడానికి కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చిన మహారాష్ట్ర ప్రభుత్వం ఇకపై పార్కింగ్ స్థలం ఉన్న వారికి మాత్రమే కార్లు అమ్మాలనే నిబంధనలను అమలులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిన రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్.. కార్లు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారులు పార్కింగ్ స్థలానికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని.. త్వరలో ఈ నిబంధన అమల్లోకి వస్తుందని అన్నారు. ఈ ప్రతిపాదనపై ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉందని.. మధ్యతరగతి ప్రజలు కార్లు కొనుగోలు చేయకూడదని తాము చెప్పట్లేదని.. అయితే దానికి అనుగుణంగా తగిన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

# వివాహా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : విద్యానగర్ 45 వ వార్డులో నివాసం వుంటున్న పేద ముస్లిం కుటుంబం ఫయినుద్దిన్ రేష్మ ల కుమార్తె సీమ వివాహం జనవరి నెల 23 వ తేదిన జరగనుంది. సీమ వివాహనికి అయ్యే ఖర్చులకు సహాయం చేయవలసిందిగా వారి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ని సంప్రదించారు. బుధవారం తనను కలిసిన సీమ కుటుంబ సభ్యులకు 10,000/- నగదును గండూరి కృపాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ముస్లిం కుటుంబంలో వివాహం సందర్భంగా జరిపే ఖర్చులకు తనవంతు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేదింటి ముస్లిం కుటుంబంలో ఆడ కూతురు వివాహం జరిపితే షాది ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి అనేక కుటుంబాలకు అందించారని, వారికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన పలువురు కృపాకర్ కి అభినందనలు తెలిపారు

# నారావారిపల్లెలో ప్రజాదర్బార్



కుప్పం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల అనంతరం 56వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనారోగ్యానికి గురైన తన తండ్రి వైద్యానికి సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చయ్యాయని, సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయగా టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వి.లీలాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికి పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత అందించి ఆదుకోవాలని విన్నవించారు. జర్మనీలో ఎంఎస్ చదువుతున్న తన కుమార్తె గురుతేజస్వినికి విదేశీ విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన ఆకా హైమావతి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబానికి చెందిన తాను ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకుని తన కుమార్తెను ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపానని, విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఆదుకోవాలని కోరారు. లోకోమోటర్ వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలని కడప జిల్లా చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సీహెచ్ మాధవి విన్నవించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులోని వినాయకాపురంలో 120 మంది వరకు ఇళ్లు నిర్మించుకుని గత 43 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, పట్టా కోసం రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేదని మాజీ ఎంపీటీసీ ఎన్.అరుణాచలం ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ఇళ్ల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమారుల చదువు భారంగా మారిందని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన జే.బాలకిషోర్ కోరారు. ఎంబీయే చదివిన తన కుమారుడికి తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఉద్యోగ అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం 104 దేవళంపేటకు చెందిన కె.జ్యోతిశెట్టి విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు

ఆధ్వర్యంలో జరగనున్నది. ఈ సదస్సులో దేశంలోని రేడియాలజీ విభాగపు వైద్యులు, సాంకేతిక నిపుణులు మరియు విద్యార్థులు పాల్గొన నున్నారు. ఈ జాతీయ సదస్సులో డా: జె. జగన్ మోహన్ రెడ్డి, డా: విజయానంద్ ఎచ్ కేల్కరి, డా: రామ కృష్ణ, డా: రావూరి పవర్, డా: పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, డా: సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై అతిథి ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అంతే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి రేడియాలజీ విద్యార్థులు వేరు వేరు అంశాలలో పరిశోధన పత్రాలు సమర్పించనున్నారు. ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయ పత్రం పేరిట నగదు బహుమతి, అలాగే



మెమెంటో తో సత్కరిస్తారు. ఈ సందర్భంగా రేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన రేడియోగ్రాఫర్ కి డా: కాకర్ల జీవన సాఫల్య అవార్డు బహూకరించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఈ అవార్డును ముంబాయి లోని టాటా మెమోరియల్ ఆసుపత్రి టెక్నికల్ ఆఫీసర్, మహారాష్ట్ర వైద్య అనుబంధ వృత్తి మండలి సభ్యులు, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ జాతీయ సమన్వయకర్త శ్రీ శంకర్ కె భగత్ కు ప్రధానం చేయనున్నారు. ఈ అవార్డులను గత పది ఐదు సంవత్సరాలుగా దేశంలో క్రమం తప్పకుండా ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను బుధవారం ముఖ్య అతిదిగా హాజరుకానున్న నిమ్స్ సంచాలకులు డా: బీరప్ప నగరి, డీన్ డా: లిజా రాజశేఖర్, నిమ్స్ రేడియో డయాగ్నోసిస్ విభాగపు అధిపతి డా: అను కపూర్ నిమ్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకడమిక్ డైరెక్టర్, కార్యక్రమం చైర్ పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు. ఈ సదస్సులో దాదాపు నాలుగు వందల మంది సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబ్బంది అందరికి ఊస్టింగ్ ఆర్డర్

## -కలెక్టర్ సంచలన నిర్ణయం
## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : అనధికారికంగా విధులకు గైహాజరైనందుకుగాను నల్గొండ జిల్లా, గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం , రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేసారు. బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు .ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు. కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు. కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం , వైద్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# జాతరకు కమిటీ నిద్రాహారాలు మాని పనిచేయాలి..

## పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి, 15 : పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నిద్రాహారాలు మాని నూతన కమిటీ పనిచేయాలని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం కు నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కొప్పుల వేణారెడ్డి ని కలిసి శాల్వాతో సత్కరించి పూల బుక్కెను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణలోనే రెండోవ అతిపెద్ద దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని, ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా అలోచించి పెద్ద గట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్, కమిటీ సభ్యులు కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబోయిన నరేష్ పిళ్లే లను నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా సూర్యాపేట ప్రాంతంలో ప్రశాంతంగా ఈ జాతరను విజయవంతం చేయాలి తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరకు లింగమంతుల స్వామిని దర్శించుకోవడం కొరకు లక్షలాదిమంది భక్తులు వస్తారని వారికీ అన్ని రకాల ఏర్పాట్లు ఈ కమిటీ చేయాలనే తపనతోటి దామోదర్ రెడ్డి ఈ కమిటీ నియమించారని అన్నారు. గత జాతరకు 5 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్నీ పెద్దలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి నాయకత్వంలో ఈ కమిటీ ద్వారా కలిసి ఈ జాతర కు ఎక్కువ నిధులు తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరుపున తెలిపారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు బిగ్ షాక్..!



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : 2025లో మిడ్ లెవల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను ఏ.ఐ తో రిప్లేస్ చేస్తామని తెలిపిన మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్..! ప్రస్తుతం మనుషులు చేస్తున్న కాంప్లెక్స్ కోడింగ్ టాస్కులను హ్యాండిల్ చేయగలిగే ఏ.ఐ సిస్టమ్స్ ను మెటా సహా పలు టెక్ కంపెనీలు డెవలప్ చేస్తున్నాయి.. దీంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది.!సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు బిగ్ షాక్..!

దినోత్సవంను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి గారి ఆధ్వర్యంలో ముగ్గురు మాజీ సైనికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయక దేశ సరిహద్దుల్లో విదేశీ శక్తుల నుండి మనను కాపాడుతున్న సైనికుల రుణం తీర్చుకోలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఐ ఈ సి సింగిరి కొండ రవీందర్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ ట్రెజరర్ శబరినాథ్, గో సేవా డిస్టిక్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, ఐపీసీ రాచకొండ శ్రీనివాస్ మిర్యాల వెంకటేశ్వర్లు గుడుగుంట్ల విద్యాసాగర్ తల్లాడ శ్రీనివాస్ దేవరశెట్టి సత్యనారాయణ యన్ ఆర్ ఐ అధ్యక్షుడు ఉప్పల రవి, దాచేపల్లి సత్యనారాయణ, బురిలే రామ్మూర్తి ,అనంతుల రవీందర్ , మొదలగు వారు పాల్గొనన్నారు.

# పెద్దగట్టు (గొల్లగట్టు) చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : దురాజ్ పల్లి శ్రీ శ్రీ శ్రీ పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్ ను ప్రభుత్వం నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశ్రీశ్రీ దురాజ్ పల్లి లింగమంతుల స్వామి డైరెక్టర్లుగా కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబొయిన నరేష్ పిళ్లే, నియమితులయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి జిల్లా అధ్యక్షులు, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15 : రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత అందరిపై ఉందని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవల్లో భాగంగా స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ స్థానిక వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.

హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస-శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్,



చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

టీ తాగుతాం. ఆ కప్పు ప్లాస్టిక్‌ది అయితే పడేస్తాం. స్టీల్ లేదా గ్లాస్ లేదా మట్టితో చేసింది అయితే.. కడిగి జాగ్రత్తగా దాచిపెట్టుకుంటాం. కానీ ఇప్పుడు తినే ఎడిబుల్ కప్స్ మార్కెట్లోకి వచ్చాయి. టీ తాగాక ఆ కప్‌ను తినేయవచ్చు. అలాంటి కప్పులు కరీంనగర్ జిల్లాలోనే తయారు చేస్తున్నారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో.. అన్నారం గ్రామంలో ఎడిబుల్ టీ కప్స్ తయారీ కేంద్రాన్ని స్థాపించారు. ఇటీవల జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఓ సమావేశానికి సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, డైరెక్టర్లు హాజరయ్యారు. అక్కడ ఎడిబుల్ కప్పులో టీ పోశారు. ఇవేవో బాగున్నాయనిపించి ఎక్కడ నుంచి తెప్పిస్తున్నారని అడిగారు.రాజమండ్రి నుంచి ఈ టీ కప్పులను సరఫరా చేసుకుంటున్నారని తెలుసుని.. వెయ్యి కప్పులకు ఆర్డర్ పెట్టారు. జిల్లాలోని ఆసుపత్రులు, బ్యాంకులు, సామాజిక వ్యక్తులు, పెద్ద పెద్ద హోటళ్ల నిర్వాహకులను కలిసి వాటిని చూపించారు. మంచి స్పందన రావడంతో.. సహకార సంఘం ఆధ్వర్యంలో అన్నారంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.మూలధనం రూ.3.75 లక్షలతో మిషన్‌ను, లక్ష రూపాయలతో తయారీ సామగ్రిని కొనుగోలు చేశారు. మూడు నెలల కిందట ఎడిబుల్ టీ కప్పుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఒక్క గ్లాసుకు 3.5 రూపాయలు ఖర్చవుతుండగా.. నాలుగు రూపాయలకు అమ్ముతున్నారు. సక్రమంగా ఉంటే రోజుకు వెయ్యి గ్లాసులకు తయారు చేస్తారు.తయారు చేసిన గ్లాసులను ప్యాకింగ్ చేసి ఆర్డర్స్ పై సరఫరా చేస్తారు. ప్రస్తుతం ఒక్క గ్లాసుకు 50 పైసల లాభం వస్తోంది. మార్కెట్ పుంజుకుంటే అప్పుడు ధరను నిర్ణయిస్తామని నిర్వాహకులు తెలిపారు. గతంలో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో స్టాల్స్ ఏర్పాటు చేస్తే మంచి స్పందన వచ్చింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశం కాగా.. ఆయన సహకారం సంఘ పాలకవర్గాన్ని అభినందించి ప్రోత్సహించారు.ఈ కప్పులో టీ తాగడమే కాకుండా కప్పును తినవచ్చు. తినక పడేసినా అది తొందరగా భూమిలో కలిసిపోతుంది. పేపర్ గ్లాసులో టీ తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మిషన్‌లో పిండిని నింపేటప్పుడు దాని మీద పడ్డ పిండి.. గ్లాసు తయారు అయిన తర్వాత వేస్ట్ రూపంలో కిందపడుతుంది. దాన్ని ఆవులు, గేదలకు వేస్తే ఎంతో ఇష్టంగా తింటున్నాయని నిర్వాహకులు తెలిపారు.అన్నారం గ్రామంలో రైతు సహకారం సంఘం అధ్వర్యంలో మూడు నెలల కిందట టీ కప్పు తయారీ కేంద్రాన్ని నెలకొల్పామని.. త్వరగానే మార్కెట్ పుంజుకుందని రైతు సహకార సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి చెబుతున్నారు. ప్రస్తుతం ఎనిమిది జిల్లాలకు సరఫరా చేస్తున్నామని.. ఇందులో టీ తాగడం ఆరోగ్యానికి మంచిదన్నారు. త్వరలో మొక్కజొన్న పిండి, గమ్ ఇస్తారాకుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వివరించారు.

# కనుమ వేడుకల్లో పశువులకు పూజలు

## మటన్, చికెన్ ధరలకు రెక్కలు



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజలు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసుకున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్, మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు పిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. కేజీ రూ. 900 చెబుతున్నా కొనుగోళ్లు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతున్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సందర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొరకడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతున్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనందంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. రోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఒక్క రోజే భారీగా ఆదాయం వస్తుందని మద్యం షాపుల యజమానులు చెబుతున్నారు.



# భవన నిర్మాణ అనుమతులు మరింత సరళం

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: ఏపీలో భవన నిర్మాణాలు,లే ఔట్ల అనుమతుల జారీలో నిబంధన లు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017 లో సవరణలు చేస్తూ వేరు వేరుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని, సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు జీవోలు జారీ చేసినట్టు చెప్పారు.లే అవుట్లలో వేసే రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశారు. 500 చ.మీ.పైబడిన స్థలాల్లో చేపట్టే నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ ల ప్రమేయాన్ని తొలగిస్తున్నట్టు ప్రకటించారు.రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల మేరకు సర్వీస్ రోడ్డు విడిచిపెట్టాలనే నిబంధన తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా చేసేందుకు సంస్కరణలు చేపట్టి.. ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో లే అవుట్లలో రోడ్లకు గతంలో 12 మీటర్లు ఉండగా.. ఇప్పుడు దానిని 9 మీటర్లకు తగ్గించారు. అలాగే 500 చదరపు మీటర్ల పైన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవేలను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధనను కూడా తొలగించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేసింది ప్రభుత్వం. టీడీఆర్ బాండ్ల జారీ చేసే కమిటీ నుంచి రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు.ప్రజలకు, బిల్డర్లు, డెవలపర్లకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ వేర్వేరు జీవోలు జారీ చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిబంధనల్ని సులభతరం చేశామని.. అందరితో చర్చించి ఈ నిబంధనలు జారీ చేశామన్నారు. సంక్రాంతి కానుకగా ఈ జీవోలను తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, బిల్డర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు మంత్రి నారాయణ. కూటమి ప్రభుత్వం ఆ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అపార్ట్‌మెంట్లు, లే అవుట్‌లలో కొనుగోలుకు సంబంధించి వినియోగదారులు మోసపోకుండా రెరా అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి నారాయణరియల్ ఎస్టేట్ అసోసియేషన్ ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్టు మంత్రి నారాయణ వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని దానిని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులను సులభతరం చేస్తూ జీవో లు జారీ చేసినట్టు వివరించారు.రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నట్టు తెలిపారు. మార్చి నాటికి సింగల్ విండో విధానం అమల్లోకి వస్తుందని చెప్పారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ల ప్రతినిధులతో సమావేశం అవుతానని మంత్రి నారాయణ చెప్పారు. నిర్మాణ రంగానికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సొంత క్యాడర్ నుంచి చికాకులు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఆర్నెల్లుగా ప్రధాన ప్రతిపక్షం వైసీపీ నుంచి పెద్దగా చికాకులు ఎదురు కాలేదు. ఒకటి రెండు సందర్భాలు వచ్చినా వాటిని సులువుగానే టీడీపీ అధినేత అధిగమించగలిగారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధ్యక్షుడు ప్రభుత్వం మీద దూకుడుగా వెళ్లాలని ప్రయత్నించినా ఆ పార్టీ క్యాడర్ పెద్దగా స్పందించలేదు. అధికార పార్టీతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చాలా మంది అజ్ఞాతంలోకి జారుకున్నారు.వైసీపీ నుంచి సోషల్ మీడియాలో తప్ప బయట పెద్దగా ప్రతిఘటన లేకపోవడం, ఆ తర్వాత సోషల్ మీడియా దుష్ప్రచారాలను కట్టడి చేయడానికి పెద్ద ఎత్తున పోలీస్ కేసులు నమోదు కావడంతో ప్రత్యర్థుల నుంచి ఆ దూకుడు కూడా తగ్గిపోయింది. ఈ క్రమంలో హుషారుగా ఉండాల్సిన టీడీపీ అధినేతకు సొంత క్యాడర్ నుంచి చికాకులు ఎక్కువయ్యాయి. సోషల్ మీడియాలో ప్రత్యర్థుల కంటే సొంత పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు, ప్రతిపక్షంలో ఉండగా టీడీపీని భుజాన మోసిన కార్యకర్తలు సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నారు.టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల్లో చాలామంది తాము అధికారంలో ఉన్నామనే సంగతి మరిచి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాలు, సంకీర్ణ ధర్మంలో భాగంగా తీసుకున్న విధానపరమైన అంశాలను కూడా తప్పు పడుతున్నారు. ఐదేళ్ల పాటు టీడీపీ నినాదాల్ని, వాదనల్ని సమర్ధవంతంగా వినిపించిన క్యాడర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాక ముందే అసంతృప్తి గళాలను వినిపిస్తున్నారు. కొద్ది మంది వైసీపీని నిందించే క్రమంలో టీడీపీనే తప్పు పడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సంగతి మరిచి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.కొద్ది నెలలుగా టీడీపీ క్యాడర్‌లో ఈ తరహా అసంతృప్తి పెరిగిపోతోంది. పార్టీ అధి నాయకత్వం తమను నిర్లక్ష్యం చేస్తోందనే భావన కార్యకర్తలు, దిగువ శ్రేణి నాయకుల్లో ఉంది. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన వారు బదులు తీర్చుకోవాలని తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో అలాంటి చర్యలు వద్దని ముఖ్యమంత్రి పదేపదే వారించడం వారికి రుచించడం లేదు. వైసీపీ పంథాలో సాగితే తే?డా ఏముంటుందని, రాష్ట్ర ప్రయోజనాలు అభివృద్ధిపై దృష్టి సారించాలని నచ్చచెప్పే ప్రయత్నాలు వారికి రుచించడం లేదు.ఇక టీడీపీ అనుకూల మీడియాలో సైతం ప్రభుత్వాన్ని ఇరుకున పడేసే కథనాలతో చంద్రబాబు సతమతం అవుతున్నారు. తమ వారనుకునే వారి నుంచి ఎదురవుతున్న విమర్శలు, కథనాలతో చంద్రబాబు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రస్తుతం ఏపీలో బీజేపీ-జనసేనలతో కలిసి టీడీపీ ప్రభుత్వాన్ని నడుపుతోంది. విధానపరమైన నిర్ణయాలను మూడు పార్టీలు కలిసి తీసుకోవాల్సి వస్తోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఏపీ ప్రభుత్వంలో ముఖ్య నాయకుడిగా నారా లోకేష్ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో చాలా వరకు ఆయన భాగస్వామ్యం ఉంటోంది. చంద్రబాబు రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకునే క్రమంలో లోకేష్ క్రియాశీలకంగా ఉన్నారు. ప్రభుత్వ శాఖలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ క్రమంలోనే చంద్రబాబు తర్వాత టీడీపీ పగ్గాలు ఏదొ? ఒక సమయంలో లోకేష్ అందిపుచ్చుకోవాల్సి ఉంటుందనే అంచనా అందరిలో ఉంది. అదే సమయంలో టీడీపీ తీరుపై ఆ పార్టీ క్యాడర్ చేస్తోన్నవిమర్శలు, లోపాలను ఎత్తి చూపే క్రమంలో ప్రభుత్వాన్ని నిందిస్తున్న తీరు టీడీపీకి మేలు కంటే చేటు ఎక్కువగా చేస్తున్నాయి.ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు సోషల్ మీడియాను వాడుకోవడం మొదలైన తర్వాత అన్ని రాజకీయ పార్టీలు గత పదేళ్లుగా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుతున్నాయి. సోషల్ మీడియా వినియోగంలో సీబీఎన్ ఆర్మీ పేరిట ఐటీ ప్రొఫెషనల్స్ 2014 ముందు నుంచి విస్తృతంగా పనిచేస్తున్నారు. స్వచ్ఛంధంగా చాలామంది చంద్రబాబు కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలపై కాంపెయిన్ చేస్తున్నారు.2019లో టీడీపీ ఓటమి పాలై తిరిగి పుంజుకోడానికి కూడా సోషల్ మీడియా బలంగా పనిచేసింది. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పాత్ర నుంచి ప్రభుత్వంలో ఉన్నామనే స్పృహలోకి రావడంలో టీడీపీ అనుకూల సోషల్ మీడియా కన్‌ఫ్యూజ్ అయినట్టు కనిపిస్తోంది. ఇప్పటికీ విధానపరమైన అంశాల్లో లోపాలకు ఆర్నెల్ల క్రితం అధికారం పోగొట్టుకున్న వైసీపీని నిందించే పనిలోనే ఉన్నారు. దీనికి తోడు కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తప్పు పట్టడంలో వారే ముందు ఉంటున్నారు.మద్యం విక్రయాలు, ఇసుక, బ్యూరోక్రసీ, ప్రభుత్వ సేవలు, విద్యా వైద్యం వంటి అంశాల్లో సొంత పార్టీ వారి నుంచి పలు సందర్భాల్లో విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం తమకు నచ్చని ఏ పని చేసినా విమర్శించడానికి వెనుకాడటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అధికారుల నియామకాలు, పోస్టింగుల నుంచి ప్రమోషన్లు, బదిలీల వరకు ప్రతి అంశాన్ని తప్పు పట్టడం మొదలైంది. ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో చంద్రబాబు నిర్ణయాలను నేరుగా విమర్శించడం సాధారణమై పోయింది. ఈ క్రమంలో వారికి తెలియకుండానే చంద్రబాబును కార్నర్ చేస్తున్నామనే సంగతి మరిచి పోతున్నారు.ఐఏఎస్ అధికారుల పోస్టింగులు, గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారిని తిరిగి ప్రభుత్వంలో చేర్చుకోవడం, ఆరోపణలు ఉన్న వారికి పోస్టింగులు ఇవ్వడం, తమను వేధించిన పోలీసులకు కీలక స్థానాల్లో బాధ్యతలు అప్పగించడం వంటి నిర్ణయాలను సోషల్ మీడియా వేదికలపై తూర్పారబడుతున్నారు.గత ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగుళూరులోనే గడుపుతున్నారు. తాడేపల్లి నివాసంలో అడపాదడపా సమీక్షలు చేస్తున్నారు. జనవరి చివరి నుంచి జిల్లా పర్యటనలు చేపట్టనున్నారు. టీడీపీలో జరుగుతున్న పరిణామాలు ఖచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి సంతోషం కలిగిస్తుండవచ్చు. ఆర్నెల్లలో జగన్ పెద్దగా బయటకు రాకపోయిన ప్రభుత్వం పై ఎంతో కొంత వ్యతిరేకత రావడానికి టీడీపీ వర్గీయులే ఎంతో కొంత కారకులు కావడం జగన్‌కు కలిసి వస్తుంది. ఈ క్లారిటీ టీడీపీ వర్గీయులకు రాకపోతే ముమ్ముందు సమస్య తీవ్రం కావొచ్చు.

## ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు

కమాన్‌పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: రామగిరి మండలం లో మంగళ, బుధ వారాలలో ఘనంగా సంక్రాంతి,కనుమ వేడుకలు జరిగాయి. ఆయా గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు ఇండ్లలో వ్రతాలు నిర్వహించారు. కనుమ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఒకరింటికి ఒకరు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టుకుంటూ, నోముకున్న వస్తువులను అందించి, కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. బంధువులు, చుట్టాలతో ప్రతి ఇంటింటా సంబరాలు ఘనంగా జరిగాయి.



కుమార్ మృతి పట్ల తల్లి బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రెండు రోజుల్లో ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో సంజయ్ కుమార్ కు ఉద్యోగం రానుండగా తల్లి కోరిక మేరకు పండుగకు ఇంటికి వచ్చిన సంజయ్ కుమార్ అనంత లోకానికి వెళ్ళాడు. సంజయ్ కుమార్ మృతి తో కాలనీ లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సంజయ్ కుమార్ ను అనవసరంగా పొట్టన పెట్టుకున్నారని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

## ఇంటి యజమాని నోట్.. నెట్టింట్లో వైరల్!

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15:: వేము సంక్రాంతికి ఊరికి పోతున్నాం.. డబ్బు, నగలూ తీసుకుని వెళ్తున్నాం. మా ఇంటికి రాకండి.- ఇట్లు మీ శ్రేయోభిలాషి" అంటూ పేపర్పై రాసి ఓ ఇంటి యజమాని డోర్కు అంటించి మరీ వెళ్లాడు. ఈ దృశ్యం సోషల్ మీడియా కంట పడగా.. వైరల్గా మారింది. సహజంగా పండగల వేళ నగరాల నుంచి సొంతూళ్లకు పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్తుంటూరు. ఇదే అదనుగా భావించి దొంగలు రెచ్చిపోతుంటారు. ఇలాంటి దొంగలకే షాక్ ఇస్తూ ఓ ఇంటి యజమాని ఈ రకంగా సందేశం పెట్టడం అందరినీ ఆకర్షించింది. ఈయనెవరో దొంగలకే లెటర్ రాశారంటూ.. పలువురు కామెంట్లు పెడుతున్నారు

కసరత్తు చేస్తోంది. భారత జనగణన గణాంకాల ప్రకారం కొత్తగూడెం మున్సిపాలిటీ జనాభా మొత్తం 1,88,191 (పురుషులు 93,300, స్త్రీలు 94,891) ఉండగా.. పాల్వంచ పరిధిలోనూ లక్ష మందికిపైగా జనాభా నివసిస్తున్నారు. అయితే.. సుజాతనగర్ మండలంలోని ప్రతిపాదిత 7 పంచాయతీల పరిధిలో 11,124, చుంచుపల్లిలోని 14 పంచాయతీల పరిధిలో 41,860, లక్ష్మీదేవిపల్లి మండలంలోని 10 పంచాయతీల్లో 21,432, పాల్వంచలోని నాలుగు పంచాయతీల్లో 5,903 మంది నివసిస్తున్నారు. రెండు మున్సిపాలిటీలతోపాటు పంచాయతీలు కలిపితే మొత్తం జనాభా సుమారు 4 లక్షల వరకు చేరే అవకాశం ఉంది. కొత్తగూడెంను కార్పొరేషన్గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలిస్తోంది. జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను నగర పాలక సంస్థగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి కోరగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు విషయాన్ని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నట్లు తెలిసింది. కొత్తగూడెం, ఎయిర్ పోర్టులు తీసుకొచ్చే క్రమంలో కొత్తగూడెంలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కొత్తగూడెంకు రైల్వే స్టేషన్ ఉండగా.. ఎయిర్ పోర్టు కూడా వస్తే జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగవటమే కాకుండా.. ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పెరిగి, మరిన్ని కంపెనీలు కూడా వచ్చే అవకాశం ఉందని భావిస్తోంది. ఫలితంగా అభివృద్ధి కూడా అంతే వేగంగా జరుగుతుందని యోచిస్తోంది. ఈ క్రమంలో.. రెండు మున్సిపాలిటీలను కలిపేసి కార్పొరేషన్గా ప్రమోట్ చేయటం వల్ల ఆ ప్రాంతానికి మహర్దశ పట్టనుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారుమరోవైపు.. కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కేవలం ఒక్క సీటే వస్తుండటం గమనార్హం. అందులోనూ.. ఈసారి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ కండువా కప్పుకోవటంతో.. ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ మయంగా మారిపోయింది. దీంతో.. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారింది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తేనే.. ఖమ్మం జిల్లాపై పట్టు కోల్పోకుండా ఉండొచ్చన్నది కాంగ్రెస్ యోచన. ఇందులో భాగంగానే.. కొత్తగూడెంలో కొత్త ఎయిర్ పోర్టు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు.. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే వలస వెళ్లిన పాల్వంచ ప్రాంతంలోని ప్రజలు తిరిగి స్వగ్రామాలకు చేరుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. కార్పొరేషన్‌లో విలీనానికి అవకాశమున్న గ్రామాలు చుంచుపల్లి మండలంలోని 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, బాబు క్యాంప్, చుంచుపల్లి (పిటి), ధన్‌బాద్, గౌతంపూర్, ఎన్‌కే. నగర్ (బదావత్ తండా), నంద తండా, పెనుబల్లి, ప్రశాంతినగర్, రామాంజనేయ కాలనీ, రుద్రంపూర్, వెంకటేశ్వరకాలనీ, విద్యానగర్ కాలనీ లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్‌నగర్ కాలనీ, చాతకొండ (ఆర్), హమాలీకాలనీ, లక్ష్మీదేవిపల్లి, లోతువాగు, ప్రశాంత్ నగర్, సంజయ్ నగర్, సాతివారిగూడెం, శేషగిరినగర్, శ్రీనగర్ కాలనీ పాల్వంచ మండలంలోని బసవతారక కాలనీ, జగన్నాథపురం, కేశవపురం, లక్ష్మీదేవిపల్లి (ఎస్)సుజాతనగర్ మండలంలోని 2ఇంక్లైన్ (హెడ్ క్వార్టర్), కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్

# విద్యారంగంలో కీలక మార్పులు

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: పాఠశాల విద్యా సంస్కరణలు అమలు చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 117ను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అయితే జీవో 117ను రద్దు చేసినప్పటికీ ఇంచుమించు అదే విధానాలతో మళ్లీ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులను విడుదల చేశారు. గత జీవో నెంబర్ 117లో కంటే కొన్ని మార్పులు చేశారు. గతంలో ఉన్న ఆరు రకాల పాఠశాలలకు బదులు ఐదు రకాల పాఠశాలల విధానాన్ని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. గతంలో ప్రవేశపెట్టిన శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్ల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించింది. ఫౌండేషనల్ స్కూళ్లను అలానే కొనసాగించింది. అయితే ఫౌండేషనల్ స్కూల్ ప్లస్ పేరును బేసిక్ ప్రైమరీ స్కూల్‌గా మర్చింది. ప్రీ హైస్కూల్ విధానాన్ని రద్దు చేసి మోడల్ ప్రైమరీ స్కూల్‌గా ముందుకు తీసుకొచ్చింది. 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే హై స్కూల్ ప్లస్ విధానాన్ని ఏం చేస్తారో అనేది స్పష్టం ఇవ్వలేదు. ఫౌండేషనల్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలన్న విద్యా వేత్తల డిమాండ్‌ను పట్టించుకోలేదు. గత ప్రభుత్వం వలే ఇప్పుడు కూడా విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని నిర్ణయించింది.

పెరగనున్న ఏకోపాధ్యాయ పాఠశాలలు?: ఫౌండేషనల్ స్కూల్‌లో 1:30 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించింది. విద్యార్థులు సంఖ్య 30 దాటితే మరో ఎస్‌జీటీని కేటాయిస్తామని పేర్కొంది. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో 1:20 నిష్పత్తి ప్రకారం అమలుచేస్తామని 60 దాటితేనే మరోపోస్టు ఉంటుందని తెలిపింది. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కు ఉంటే ఐదు తరగతులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఐదుగురిని కేటాయిస్తారు. ఎన్‌రోల్‌మెంట్ 120 కంటే ఎక్కువ ఉంటే ప్రధానోపాధ్యాయ పోస్టు ఉంటుంది. 150 దాటితే ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్‌జీటీ ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య 45-60 మధ్య ఉన్నా మోడల్ ప్రైమరీ స్కూల్ ఉంటుంది. అయితే సామాజిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల ఆధారంగా పాఠశాల యాజమాన్య కమిటీ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును ప్రతిపాదించే అవకాశం ఉంటుంది. అయితే దీంతో మళ్లీ పాత పద్ధతికే పాఠశాల విద్య వస్తుంది. ప్రైవేట్ పాఠశాలల్లో చేరికలు పెరుగటంతో పాటు?. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌అవుట్ రేటు పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను మోడల్, బేసిక్ ప్రైమరీగా మార్చుతారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలకు తరలిస్తారు. 6, 7, 8 తరగతులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే ఎక్కువగా ఉంటే, దానిని హైస్కూల్‌గా మార్చుతారు. హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య 76 కంటే ఎక్కువగా ఉంటేనే ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ పోస్టులు ఉంటాయి. విద్యార్థుల సంఖ్య 400 దాటితే ఆయా స్కూల్స్‌కు రెండో పీఈటీని కేటాయిస్తారు. విద్యార్థుల సంఖ్య 751 ఉంటే మూడో పీఈటీ పోస్టు ఉంటుంది. పోస్టులు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా మ్యూజిక్, ఆర్ట్, డ్రాయింగ్, క్రాఫ్ట్ పోస్టులు ఉంటాయి. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో మోడల్ ప్రైమరీ స్కూల్ గుర్తించేందుకు కమిటీలు ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో ఉండే కమిటీలో కన్వీనర్‌గా ఎంఈవో-1, కో కన్వీనర్‌గా ఎంఈవో-2 ఉంటారు. సభ్యులుగా ఐసీడీఎస్ సీడీపీవో, ఎంఆర్‌వోతో పాటు ఎంపీడీవోగానీ మున్సిపల్ కమిషనర్‌గానీ సభ్యులుగా ఉంటారు. క్లస్టర్ స్థాయి కమిటీల్లో కన్వీనర్‌గా క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా, సభ్యులుగా ఎంఈవో 1, 2, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు ఉంటారు. ఈ రెండు కమిటీలు పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలల ఏర్పాటు గురించి చర్చిస్తారు.

## జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంథని మండలం నాగారం గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గోదావరిఖనికి చెందిన పరిషి టిం, ద్వితీయ బహుమతి జిజి 8 ఇంక్లైన్ వారు గెలుపొందారు. ఎస్ ఆర్ కె వాటర్ ప్యూరిఫై, తను ఆఫ్ సెట్ ప్రింటర్స్, బెల్లంకొండ దయాకర్ రెడ్డిలు టోర్నమెంట్ కు సహకారం చేశారు. మంథని ఏఎస్ఐ మల్లేశం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోసేందుకు నిరాకరణ

### పోల్ ఎక్కి కరెంట్ కట్ చేసిన విద్యుత్ లైన్‌మెన్ ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: దిల్లీలోని ఓ ప్రెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయొద్దనే నియమాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విభాగంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చాడు. అతడు హెల్మెట్ ధరించకపోవడంతో ఇంధనం నింపడానికి అక్కడి సిబ్బంది అంగీకరించలేదు. దాంతో అతడు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. హెల్మెట్ లేకపోతే ఎవరికీ ఇంధనం ఇవ్వకూడదని జిల్లా మేజిస్ట్రేట్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెప్పినా పట్టించుకోలేదు. ఆగ్రహంతో ఊగిపోతూ ఫ్యూయల్ పంప్‌నకు కరెంట్ సరఫరా అయ్యే స్తంభంపైకి ఎక్కి.. విద్యుత్ సరఫరాను ఆపేసి వెళ్లిపోయాడు. అతడి చర్యలకు ఆశ్చర్యపోయిన సిబ్బంది విద్యుత్ అధికారులను ఆశ్రయించడంతో దాదాపు 20 నిమిషాల తర్వాత వారు కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. అనంతరం బంక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైన్‌మెన్ విద్యుత్ స్తంభం ఎక్కి సరఫరాను నిలిపివేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అవడంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఫ్యూయల్ పోయొద్దని పెట్రోల్ బంక్ యజమానులను ఆదేశించింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హోర్డింగ్‌లను ఏర్పాటుచేయాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పెట్రోల్ బంక్‌లలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చెపట్టాలి

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేది నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీ నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విధివిధానాలకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 16 నుండి 20వ తేది వరకు క్షేత్రస్థాయి విచారణ, 21-24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. సర్వే, గ్రామ సభలు నిర్వహణపై ఒక రోజు ముందుగానే టామ్ టామ్ చేపించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు అందించడానికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వ్యవసాయానికి అనువుగా లేని ఇళు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, సర్వేయర్లతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించడంతో పాటు చదివి వినిపించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి వచ్చిన జాభితా ఆధారంగా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ, ఉపాధి హామీ పథక సిబ్బంది ఉంటారని తెలిపారు. అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రదర్శించడం, చదివి వినిపించాలని ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు జారీ దారిద్ర్యరేఖకు దిగువన



ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, అర్బన్ లో 2 లక్షలతో పాటు 3.5 ఎకరాలు వెట్, 7 ఎకరాలు డ్రై ల్యాండ్ ప్రామాణికంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేషన్ కార్డు ఆధారంగా నిర్మాణానికి స్థలం ఉన్న, ఇండ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్లలో ఎటువంటి లోపాలు లేకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఏమైనా పొరపాట్లు ఉంటే గృహనిర్మాణ శాఖ పీడీ కు పంపించాలని వివరించారు. గ్రామ సభలు నిర్వహించాలని గ్రామ సభలు నిర్వహణకు టీములు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులకు చరమగీతం పాడడంతో పాటు అత్యాధునిక కార్డులను అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు.ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. కొన్ని నెలలకే ఆ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారంరాష్ట్రంలోని చాలా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నవదంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు. కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

కొత్త ప్రాజెక్టులతో పాటుగా గతంలో అనుమతులు వచ్చిన వాటి పనుల్ని వేగవంతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడ్ అందుకున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనుల్ని 2026నాటికి పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ ఉంటుంది. విజయవాడ నుంచి వెళ్లాలంటే గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కడప మీదుగా వెళ్లొచ్చు. అలాగే గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మీదుగా బెంగళూరకు వెళ్లొచ్చు.కేంద్రం నేషనల్ హైవేల నిర్మాణంలో భాగంగా బెంగళూరు-కడప-విజయవాడకు కొత్తగా హైవే కనెక్టివిటీ ఉండాలని భావించింది. అందుకే రెండేళ్ల క్రితం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు రూ.1930 కోట్ల అంచనాతో గ్రీన్ సిగ్నల్ రావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ హైవేకు సంబంధించి.. విజయవాడ నుంచి బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం వరకు 113 కి.మీ జాతీయ రహదారులతో ఈ గ్రీన్ ఫీల్డ్ వేను కనెక్ట్ చేయనున్నారు. అలాగే మరో 343 కిలోమీటర్లు పనులు చేపట్టాల్సి ఉంది.బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను 14 భాగాలుగా చేశారు. బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం నుంచి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం వరకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. బాపట్ల జిల్లాలో 10 కిలోమీటర్లు, ప్రకాశం జిల్లాలో 18.5 కిలోమీటర్లు ఈ పనులు జరుగుతున్నాయి. ఈ హైవే పొడవునా ఎక్కడా కట్టడాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే ఈ గ్రీన్‌ఫీల్డ్ వేకు సంబంధించి భూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా చెల్లించారు. ఈ వే వెంట ఉన్న ప్రతి ఊరికి బ్రిడ్జి ఏర్పాటు చేస్తు?నారు. అలాగే గుండ్లకమ్మ నదిపై బాపట్ల జిల్లా అద్దంకి మండలం వేలమూరిపాడు-మణికేశ్వరం మధ్యలో 360 మీటర్ల పొడవున భారీ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ వే నిర్మాణం పూర్తయితే అమరావతి నుంచి బెంగళూరు త్వరగా వెళ్లొచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు కనెక్టివిటీని పెంచేందుకు సిద్దమైంది.. ఈ మేరకు హైవే ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది.

# ఐదు జిల్లాల్లో కరువు పరిస్థితులు

కర్నూలు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాది నెలకొన్న ఖరీఫ్ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర నుంచి సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని ఏపీ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను రెవిన్యూ కార్యదర్శి సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాల్లో గత ఏడాది కరువు పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో - 19మండలాలు, చిత్తూరులో - 16 మండలాలు, శ్రీ సత్య సాయిలో - 10 మండలాలు, అనంతపురంలో - 7 మండలాలు, కర్నూలులో - 2 మండలాలను ఇప్పటికే ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించారు. వాటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలుగా సిసోడియా పేర్కొన్నారు.కేంద్ర కరువు మాన్యువల్ ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33% అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని వివరించారు.కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో సుమారు 1 లక్ష మంది రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశుగ్రాసం, పశు గ్రాస విత్తనాల సరఫరా, 60% సబ్సిడీపై , 40% సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు.వ్యవసాయ శాఖ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లోని కరువు మండలాల్లో రైతులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను గమనించామని తమ నివేదికలో కేంద్రానికి అన్ని విషయాలను సమగ్రంగా తెలుపుతామని అన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ కరువు పరిస్థితుల తెలియజేశాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు కరువు వల్ల తమకు జరిగిన నష్టాన్ని వివరించారని చెప్పారు. త్వరగా కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించి వీలైనంత మేర ఆదుకోవడానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని పెరిన్ దేవి స్పష్టం చేశారు.

# కొలికపూడి సంగతేంటీ...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రాంతీయపార్టీ కావడంతో అధినేత ఆగ్రహానికి గురి కాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ ఈ టర్మ్ లో మాత్రం ఎమ్మెల్యే లు మాత్రం నోరు జారిపోతున్నారు. తాడిపత్రిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి రోజూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కూటమి పార్టీలకు తలనొప్పిగా తయారయ్యారు. మూడు పార్టీల్లోనూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎమ్మెల్యేలు సృష్టిస్తున్నారు. కానీ అధినాయకత్వం ఏ చర్యలు తీసుకోలేకపోతుంది. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్ధసారధి ఆ పార్టీ లైన్ కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానానాజీ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. ఇక టీడీపీలో కృష్ణాజిల్లాలోని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా అంతే. ఆయనను కట్టడిచేయడం ఎవరి వల్ల కావడం లేదు. తొలిసారి గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొని చంద్రబాబుకు దగ్గరై కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు టిక్కెట్‌ను సంపాదించారు. చివరకు సీనియర్ నేతలు జవహర్‌ను కూడా పక్కన పెట్టి కొలికపూడికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయిన వెంటనే తన వైఖరిని పూర్తిగా మార్చారు. సొంతపార్టీ నేతలనే వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరువూరు నియోజకవర్గంలో ఒక ఇంటిని కూల్చివేయడానికి తానే కుర్చీ వేసుకుని కూల్చేందుకు చేసిన ప్రయత్నం కూడా విమర్శలకు దారి తీసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇటీవల కొలికపూడి కమ్మ సామాజికవర్గం నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్దదుమారమే రేపాయి. తిరువూరులో తక్కువ శాతం ఉన్న కమ్మ సామాజికవర్గం నేతల ఆధిపత్యం ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. అన్నిపదవులు, ప్రధానమైనవన్నీ కమ్మవారికే కావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. టీడీపీ గెలుపునకు కారణమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఎలా వస్తాయని, కమ్మోళ్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన గట్టిగా కృష్ణా జిల్లాలో ప్రశ్నించ దంతో ఆయన వైఖరిపై తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. కొలికపూడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని తిరువూరులోని ముఖ్య నేతలతో పాటు కమ్మ సామాజికవర్గం నేతలు కూడా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. లోకేష్ కూడా ఆయన వైఖరిని తప్పుపట్టినట్లు చెబుతున్నారు. తాజాగా తిరువూరు నియోజకవర్గంలోని గొపాలపురంలో ఒక రహదారికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరా వు తలదూర్చారు. వారిలో ఒక వర్గానికి అండగా నిలబడ్డారు. అయితే ఎమ్మెల్యే కొలికపూడి తమను కొట్టి అవమానపర్చారంటూ భూక్యా చంటి పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వైసీపీ వార్డు సభ్యురాలిగా ఉన్న భూక్యాచంటిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే తలదూర్చి పార్టీకి తలనొప్పిగా మారారంటున్నారు. అయితే భూక్యాచంటికి ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు అందింది. ఈ వివాదానికి సంబంధించి కొలికపూడి నుంచి వివరణ తీసుకోవా లని చంద్రబాబు పార్టీనేతలను ఆదేశించారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. ఆయనకు ఎన్నిసా ర్లు చెప్పినా ఆగేట్లు లేదని, ఆయనను వదిలించుకోవడమే మేలన్న అభిప్రాయం పార్టీ అధినాయకత్వంలో మొదలయిందంటున్నారు.

# అన్ని పార్టీలు బల్దియాపై గురి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: హైదరాబాద్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని సీట్లన్నీ గెలుచుకున్న బీఆర్ఎస్..అదే సత్తా చూపించి ఉఊఓఅ ఎన్నికల్లో కూడా పైచేయి సాధించాలని ప్లాన్ చేస్తోంది. అర్బన్ ఏరియాల్లో పట్టున్న బీజేపీ ఈసారి బల్దియా ఎన్నికలపై పెద్ద కసరత్తే చేస్తోంది. ఇక పాత పట్నంలో బలంగా ఉన్న ఎంఐఎం మేయర్ పీఠం విషయంలో కింగ్ మేకర్‌గా ఉండేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌పై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి..గ్రేటర్ హైదరాబాద్‌లో పొలిటికల్ వ్యవహారాలను తన కంట్రోల్‌లోకి తెచ్చుకునేందుకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నారు. హస్తం పార్టీ హైదరాబాద్‌లో బలహీనంగా ఉండటంతో..గ్రేటర్ పరిధిలోని కొంతమంది నేతల చేరికలతో బలోపేతం చేసే ప్రయత్నం చేశారు. ఉఊఓఅ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే హస్తం గూటికి చేరారు.మేయర్ పీఠాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. బడ్జెట్‌లో ప్రత్యేకంగా 10 వేల కోట్లు కేటాయించి..మూసీ సుందరీకరణ వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు పొలిటికల్‌గా కూడా..ఆచితూచి వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం సపోర్ట్ లేనిదే వర్కౌట్ అయ్యే పనికాదనే ఆలోచనతో..వారితో సఖ్యతగా ఉంటున్నారు. ఎంఐఎంతో కలుపుకొని వెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇప్పటికే పార్టీ క్యాడర్‌ను కూడా అప్రమత్తం చేసే




దిశగా..పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వరుస సమీక్షలు చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 150 డివిజన్లకు గాను..40 డివిజన్లకుపైగా ఓల్డ్ సిటీలోనే ఉంటాయి. ఇవన్నీ కూడా ఎంఐఎంకు కంచుకోటగా ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 75ను అందుకోవాలంటే కాస్త కష్టమయ్యే పనే. అందుకే అవసరమైతే ఎన్నికల ఫలితాల తర్వాత ఎంఐఎంతో కలిసి అయినా సరే మేయర్ పీఠం దక్కించుకోవాలని కాంగ్రెస్ గట్టి కసరత్తు చేస్తుంది.ఇక రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ కూడా వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యే స్థానాలన్నింటినీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో నగర ఓటర్లు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆశలు పెట్టుకుంటుంది.ఒకవేళ మేయర్ పీఠం దక్కకపోయినా..కింగ్ మేకర్‌గా ఉండాలని ఆలోచనలో బీఆర్ఎస్ ఉంది. ఇక మరో ప్రధాన పార్టీ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ పీఠంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. గత ఎన్నికల్లో చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించిన కమలం పార్టీ..ఈసారి మరింత గట్టిగా పనిచేసి..గతంలో కంటే ఎక్కువ సీట్లు సాధించాలని చూస్తోంది.ఉఊఓఅ ఎన్నికల్లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ సీట్లు రాకపోతే..మేయర్ పీఠం విషయంలో హంగ్ తప్పనిసరి. అప్పుడు కాంగ్రెస్, ఎంఐఎం ఒకటైతే.. అనివార్యమైతే బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపే అవకాశం లేకపోలేదనే చర్చ పొలిటికల్ సర్కిల్‌లో జరుగుతోంది. ఎన్నికల తర్వాత వచ్చే సీట్లను బట్టి పొలిటికల్ పార్టీల స్టాండ్ మారే అవకాశం ఉంది.ఇప్పటికైతే కాంగ్రెస్, ఎంఐఎం ఒకే దారిలో నడుస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎడమొహం, పెడమొహంగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీలు ఉఊఓఅ ఎన్నికల ఫలితాల తర్వాత హంగ్ వస్తే మాత్రం..మేయర్ పీఠం కోసం ఒకటి కాక తప్పదన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి మేయర్ పీఠం దక్కించుకునే విషయంలో ఏ పార్టీ అప్పర్ హ్యాండ్ సాధిస్తుందనేది.

## పండుగ వేళ రెండు కుటుంబాల్లో విషాదం

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: సంక్రాంతి పండుగ వేళ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. చంద్రగిరి పట్టణం బీడీ కాలనీకి చెందిన సమీర్ అనే బాలుడు మరో స్నేహితుడితో కలిసి గాలిపటం ఎగురవేస్తుండగా, ప్రమాదవశాత్తు బాలుడు కిందపడటంతో గాయపడ్డాడు. దీంతో గాయపడిన ఆ బాలుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో గాయపడిన బాలుడి పక్కనే ఉన్న సమీర్ను మేనమామ కోపంతో గదిలో పెట్టి గొళ్లెం వేశాడు. మళ్లీ తిరిగి వచ్చిన తర్వాత కొడతాడన్న భయంతో సమీర్(12) గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అన్నమయ్య జిల్లామదనపల్లె గ్రామంలో ఓ బాలుడు గాలిపటం ఎగురవేస్తున్న క్రమంలో కరెంటు షాక్ కొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటనలతో పండుగ పూట ఆ బాలుర కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## బృందావన్ లో బస్సు దగ్ధం

నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: ఉత్తర్ ప్రదేశ్ బృందావన్ లో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో నిర్మల్ జిల్లావాసి సజీవ దహనం అయ్యాడు. ఆగివున్న బస్సులో మంటలు చెలరేగడంతో కుబీర్ మండలం పల్సికి చెందిన శీలం దుర్పతి(70) అనే వృద్ధుడు సజీవదహనం అయ్యాడు. ఈనెల 1న తీర్థయాత్రలకు భైంసా నుంచి 50మంది ప్రయాణికులు బయలుదేరాడు. బృందావన్ లో దర్శనానికి భక్తులు వెళ్లిన తరువాత అగ్నిప్రమాదం జరిగింది. వృద్ధుడు అనారోగ్యంతో బస్సులోనే ఉండిపోయాడు. మృతుని భార్య మిగతా భక్తులతో దర్శనం కోసం ఆలయానికి వెళ్లింది.

మద్దతుదారులు, వ్యక్తిగత సిబ్బంది,సైన్యం పోలీసులతోపాటు విచారణ అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. తీవ్ర ప్రతిఘటనల నడుమ అధ్యక్ష భవనంలోకి ప్రవేశించిన అధికారులు యోల్‌ను అరెస్టు చేశారు. ఓ ఎరుపు రంగు బస్సులో ఆయనను అక్కడి నుంచి తరలించారు. ఆయన్ని ఎక్కడి తీసుకెళ్లారనే విషయాన్ని అధికారులు వెల్లడించలేదు. అయితే యోల్‌ను గవాచియాన్‌లోని కరప్షన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్(అమో) కార్యాలయానికి తరలించే అవకాశం ఉన్నది. అక్కడ మార్షల్ లా విధింపు కేసులో విచారణ జరుపనున్నారు. అరెస్టు వారెంట్ నేపథ్యంలో 48 గంటలపాటు ఆయన్ని అదుపులో ఉంచుకునే అధికారం సీఐవోకు ఉంటుంది.సెంబర్ 3న దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనపై నేషనల్ అసెంబ్లీ 204-85 ఓట్లతో అభిశంసన తీర్మానాన్ని ఆమోదించింది. మార్షల్ లాను ప్రకటించిన కేసులో విచారణకు సహకరించకపోవడంతో ఆయనపై అరెస్టు వారెంటు జారీ అయింది. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేసేందుకు అధికారులు ఈ నెల 3 విఫల యత్నం చేశారు. తెల్లవారుజామునే అధ్యక్ష భవనానికి చేరుకున్న అధికారులను సైన్యంతోపాటు ఆయన వ్యక్తిగత సిబ్బంది అడ్డుకున్నారు. సుమారు ఆరు గంటల పాటు.. అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. చివరకు అరెస్టును వాయిదా వేసుకున్నపోలీసులు వెనక్కి మళ్లారు.

ప్రాంతీయ పార్టీలు దీదీ నాయకత్వానికి ఓకే అంటే సరే అనుకోవచ్చు కానీ జగన్ నేతృత్వంలోని వైసీపీ కూడా మద్దతు పలికడం రాబోతున్న మార్పులకు సూచనగా మారింది. ప్రస్తుతం ఇండియా కూటమి చీలిక దిశగా ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ తో కలసి పని చేసేందుకు సిద్ధంగా లేదు. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఆప్ ను పట్టించుకోలేదు. ఇప్పుడు ఆప్ .. కాంగ్రెస్ ను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ను కాదని ప్రాంతీయ పార్టీల నేతలే కూటమికి నేతృత్వం వహించాలని కోరుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, అఖిలేష్ యాదవ్ వంటి వారు ఈ డిమాండ్ ను సమర్థిస్తున్నారు. ఇతర పార్టీలు కూడా ఓకే అంటే.. నాయకత్వం మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై కూటమిని నిర్మించే బాధ్యత ప్రాంతీయ పార్టీలకు ఇచ్చే అవకాశాలనుపరిశీలించే చాన్స్ ఉందని అనుకుంటున్నారు. విజయసాయిరెడ్డి ఇండియా కూటమికి దీదీ నాయకత్వం వహిస్తే బాగుంటుందని ప్రకటించేశారు. మామూలుగా అయితే ఆ కూటమికి ఎవరు నేతృత్వం వహిస్తే మాకేంటి అంటారు కానీ ఆయన తీరు మాత్రం వేరుగా ఉంది. ప్రస్తుతం వైసీపీ అత్యంత బలహీనంగా ఉంది. అసెంబ్లీకి వెళ్లడం లేదు. ఈ పరిస్థితులు చూస్తే రానున్న రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. వీటిని ఎదుర్కోవాలంటే

పార్టీ ఉంటుందో ఉండదో కానీ.. వైసీపీ చేరడం మాత్రం పక్కా అని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మమతా బెనర్జీ కూడా నేరుగా జగన్ తో సంప్రదింపులు జరుపుతున్నారని అంటున్నారు. ఇంత కాలం బీజేపీతో లొల్లి పెట్టుకోవడానికి ఏ మాత్రం ఇష్టపడని జగన్ ఇప్పుడు ఆ పార్టీని నమ్మడానికి సిద్దంగా లేరు. అందుకే ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారన్న అభిప్రాయం ఢిల్లీలో గట్టిగా వినిపిస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఇంకా ఏడాది పూర్తి కాలేదు. రానున్న ఐదేళ్లు పార్టీ నుంచి మరిన్ని ఒత్తిళ్లు ఉంటాయని భావిస్తున్నారట. పార్టీలో ఉండి కష్టాలు కోరి తెచ్చుకునే కంటే, రాజీనామా చేస్తే బెటరని అనుకుంటున్నారు. ఇటు పార్టీకి.. అటు ప్రభుత్వానికి దూరంగా ఉంటే ఎలాంటి సమస్యలు ఉండదన్నది ఆయా నేతల ఆలోచన.మరికొందరికి సొంత నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. అధిష్టానం వద్ద ఎంత మొరపెట్టుకున్నా, ఫలితం లేకపోయింది. ఫలితంగా ఫ్యాన్‌కి దూరంగా ఉండేందుకు సిద్ధపడుతున్నారు. ఇంకొందరు నేతలు ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను నిశితంగా



గమనిస్తున్నారు.ప్రస్తుతం కూటమి సర్కార్‌కు కేంద్రం నుంచి అన్నివిధాలుగా సహాయ సహకారాలున్నాయి. కూటమిలో చీలిక వచ్చే ప్రసక్తి లేదని భావిస్తున్నారు. ఒకవేళ వైసీపీ పుంచుకున్నా, మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని, కాకపోతే బలమైన ప్రతిపక్షంగా తయారు కావచ్చనే అంచనాలు లేకపోలేదు. ఆ లెక్కన దాదాపు పదేళ్లు ప్రతిపక్షానికి పరిమితం కావాల్సి ఉంటుందన్నమాట.ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే టీడీపీ, లేదంటే జనసేన, ఇంకా లేదంటే బీజేపీ వైపు వెళ్తే సేఫ్‌గా ఉండవచ్చని భావిస్తున్నారట. ఇప్పటికిప్పుడు కాకపోయినా ఫ్యూచర్‌లో బెటర్ లైఫ్ ఉంటుందనేది నేతల భావన. రాబోయే ఐదేళ్లలో వైసీపీలో ఉండేదెవరు? వెళ్లిపోయేదెవరు? ఎందుకు ఆయా నేతలను ఆపే ప్రయత్నం చేయలేకపోతోంది? మొత్తానికి రాబోయే ఐదేళ్లు మాత్రం వైసీపీ గడ్డుకాలమేనని చెప్పక తప్పదు.

# కోడి పందెలలో డిష్యూం.. డిష్యూం

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15:విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధి పాములు కాలవద్ద కోడి కత్తి క్రీడల ఆర్గనైజర్ పరుచూరి ప్రసాదు బరిలో ఓ వ్యక్తిని అకారణంగా కొడుతున్న దృశ్యం మీడియా కంటపడింది. వాళ్లే కొట్టుకొని చస్తారులే అని కొత్తపేట పోలీసులు చేతులెత్తేశారని ఈ ప్రాంతంలో గుసగుసలు బలంగా వినపడుతున్నాయి. గత సంవత్సరం కోడిపందాలు నిర్వహించడంతో ఓ వ్యక్తి కొత్తపేట పోలీసులు ఆర్టిఏ యాక్ట్ ద్వారా అడగగా కోడిపందాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని కొత్తపేట పోలీసులు వివరణ ఇచ్చారు..సోషల్ మాధ్యమాల్లో మరియు పత్రికల్లో వచ్చిన కథనాలను ఆధారాలుగా పెట్టుకుని మరల ఆర్టిఏ యాక్ట్ ద్వారా కోడిపందాలకు అనుమతులు ఏమైనా జారీ చేశారా లేదా అని



వివరణ కోరి కొత్తపేట పోలీసులు సమాచారాన్ని బట్టి హైకోర్టును ఆశ్రయించేందుకు కొంతమంది సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# వ్యూహాలు... ప్రతి వ్యూహాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆధిపత్య పోరు ఆగడం లేదు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి. తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. సీఎంగా ఉన్నారు. కానీ, గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోతున్నారు. కాళేశ్వరం, విద్యుత్‌కొనుగోళ్ల ఒప్పందాలపై వేసిన కమిషన్ల విచారణ కొనసా?.గుతోంది. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొలిక్కి రాలేదు. ఫార్ములా ఈ కార్ రేసులో అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధులు కేటాయించడం వ్యవహారంలో కేసు నమోదు.. ధరణిలో అక్రమాలు, గొర్రెల పంపిణీ పథకం, మిషన్ భగీరథలో అక్రమాలు ఇలా చాలా అంశాలు ఉన్నాయి. కానీ, ఇప్పటి వరకు ఒక్క అవినీతిని కూడా రేవంత్ సర్కార్ నిరూపించలేకపోయిందిఇదిలా ఉంటే.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. బీఆర్ఎస్ నేతలు తామే అధికారంలో ఉన్నట్లు ప్రభుత్వంపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు, ఆయన క్యాబినెట్‌లోని 10 మందిని ముప్పు తిప్పలు పెడుతున్నారు. బీఆర్ఎస్ విమర్శలు, ఆరోపణలను మంత్రులు, ఎమ్మెల్యేలు తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతల దూకుడు కొనసాగుతోంది. కేటీఆర్, హరీశ్‌రావులకు తోడు.. ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ తోడవడంతో అధికార పార్టీపై విమర్శల దాడి కొనసాగుతోంది.ఇక సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కనీసం సీఎంగా చూడడం లేదు. నోటికి ఎంత వస్తే అంత మాట అనేస్తున్నారు. అయినా ఏమి చేయలేని పరస్థితిలో అధికార పార్టీ నేతలు ఉన్నారు. అప్పుడప్పుడు కేసులు పెడుతున్నా.. అరెస్టులు చేస్తున్నా.. అవన్నీ మొక్కుబడిగానే మారుతున్నాయి. బీఆర్ఎస్ నేతలను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. లగచర్ల కేసులో పట్నం మహేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన 20 రోజులకే బెయిల్ వచ్చింది. ఇక పాడి కౌశిక్‌రెడ్డిపై ఇప్పటికే పలు కేసులు పెట్టారు. అరెస్టు చేసిన ఒకటి రెండు రోజులకు మించి జైల్లో పెట్టలేకపోతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అధికారిక కార్యక్రమంలో కొట్టేంత పని చేసినా.. అధికార పార్టీ ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంది. మూడు కేసులు పెట్టి అరెస్టు చేసినా.. వెంటనే బెయిల్ వచ్చేసింది.కౌశిక్‌రెడ్డిని ఈసారి ఎలాగైనా జైల్లో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్లాన్ చేసింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల ఎందుటే పాడి కౌశిక్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేను కొట్టినంత పనిచేశాడు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. మంత్రులు ముగ్గురితో కేసులు పెట్టించినా.. సెలవు రోజు చూసి అరెస్టు చేసినా.. కనీసం ఒక్క రోజు కూడా జైల్లో ఉంచలేకపోయారు. దీంతో అధికార పార్టీలో సమన్వయలోపం.. అధికారులు అధికారులు, పోలీసులు అధికార పార్టీకి సహకరించడం లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వ భూమి కలిసింది..

## సరెండర్ చేస్తున్న సిరిసిల్ల జనాలు

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: ఎక్కడైనా ఈ భూములు మాకొద్దు అంటూ కలెక్టర్ ను కలిసి వాపస్ చేసిన సీన్లు చూశారా?ఇప్పుడు చూపిస్తాం చూడండి..సుంచుల కుమారస్వామి. బీఆర్ఎస్ లోకల్ లీడర్. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సారంపల్లి పరిధిలోని సర్వే నంబర్ 464లోని 3 ఎకరాల ప్రభుత్వ భూమి ఈయన సొంతమైంది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో ఇలా కబ్జాలు చేసిన వారంతా అరెస్టై జైలుకు వెళ్లారు. దీంతో కేసుల భయం ఎందుకని చెప్పి ఇదిగో ఇలా జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి ఈ భూమి నాకొద్దు మహా ప్రభో అని సరెండర్ చేస్తున్నట్లు ప్రకటించారు. చాలా మంది చేసుకున్నట్లే నేను చేసుకున్నా.. ఇప్పుడు వద్దని ఇచ్చేస్తున్నా.. ఇదీ డైలాగ్.ఇదొక్క ఎగ్జాంపులే కాదు.. ఈ నెల 2న తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ కూడా 2 ఎకరాల భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు సరెండర్ చేశారు. కేసులు నమోదవుతుండడంతో కబ్జా, అక్రమ పట్టాదారుల్లో భయాలు మొదలయ్యాయి. దీంతో ఎందుకొచ్చిన తంటా అని చెప్పి భూముల్ని వాపస్ చేస్తున్నారు. అదీ మ్యాటర్. ఒకవైపు సిరిసిల్లలో అసైన్డ్ ల్యాండ్స్ ను కబ్జాలు చేసి ధరణి వచ్చాక తమపేర్లపై మార్చుకుని గులాబీ లీడర్లు చేసిన దందాలు బయటికొస్తున్నాయి. చెరువు, అటవీ, అసైన్డ్ ఇలా దేన్నీ వదల్లేదు. ధరణి వచ్చాక ఇంకింత రెచ్చిపోయారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జీవోలను ఆసరాగా చేసుకుని చక్రం తిప్పుకున్నారు. ఇప్పుడు కటకటాలు లెక్కపెడుతున్నారు. నాడు కేటీఆర్ మంత్రిగా ఉండడంతో అధికారులు కూడా చూస్తూ ఉండిపోయారు. ఏమీ చేయలేకపోయారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మారింది. కథ మారింది. అందుకే అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి. సిరిసిల్ల లాండ్ ఫైల్స్ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.ఇక్కడ అన్నిటికంటే హైలెట్ ఏంటంటే.. కొట్టేసిన భూముల్ని వరుసగా ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు ముందుకొస్తున్నారు. అంటే అక్కడ ఏం జరిగిందో ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సిరిసిల్ల జిల్లాలో అసైన్డ్, ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల అరెస్ట్ లు కంటిన్యూ అవుతున్నాయి. బీఆర్ఎస్ సీనియర్ లీడర్ బొల్లి రామ్మోహన్, అగ్గి రాములు, జిందం దేవదాస్, సురభి నవీన్ రావుపై పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపారు ఈనెల 7న తంగళ్లపల్లి మండలం నేరేళ్ల బీఆర్ఎస్ నేత పూడూరి భాస్కర్ ను రిమాండ్ కు తరలించారు. భాస్కర్ మండేప ల్లిలో 20 గుంటల అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని రెవెన్యూ అధికారులు తేల్చడంతో కటకటాలు లెక్కిస్తున్న పరిస్థితి. అంతే కాదు తంగళ్లపల్లి మండలానికి చెందిన మరో నలుగురు లీడర్లు పరారీలో ఉన్నారని కూడా చెబుతున్నారు.తంగళ్ళపల్లి మండలం తాడూరులోని సర్వే నంబర్ 1148లో సురభి నవీన్ రావు 3 ఎకరాలు, సురభి దేవేందర్ రావు పేరిట 3 ఎకరాలు మొత్తం 11 ఎకరాలు కబ్జా అయ్యాయని నిర్ధారించారు. కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. 11 ఎకరాలను తిరిగి ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో మార్చారు కలెక్టర్. ఇక బొల్లి రామ్మోహన్ ఈయన సిరిసిల్ల జిల్లాలో సీనియర్ బీఆర్ఎస్ లీడర్. సర్దాపూర్, బద్నేపల్లిలో ఏడు ఎకరాలను మాయ చేసి పట్టా పొందారు. దీంతో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు.ధరణి వచ్చే టైంలో నాటి బీఆర్ఎస్ సర్కార్ ఓ ఉత్తర్వు ఇచ్చింది. దాని ప్రకారం 2017 డిసెంబర్ 31 కంటే ముందు ఎవరైనా భూమిలేని పేదవారు అసైన్డ్ భూమి కొనుగోలు చేస్తే, వారిని ఆ భూమి నుంచి తొలగించకుండా వారికే అసైన్మెంట్ పట్టా జారీ చేయొచ్చని భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ అదే మంచి సమయం అనుకున్న చాలా మంది బీఆర్ఎస్ లీడర్లు.. అసైన్డ్ భూములను చాలా తక్కువ ధరకు పేదల నుంచి రాయించుకుని.. పాస్ బుక్స్ పొందారు. ఇదే జీవోను అడ్డం పెట్టుకుని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తమ్ముడు జిందం దేవదాను లాండ్ పొందారు.తంగళ్లపల్లి మండలం సారంపెల్లి శివారులోని 164/3లో 3 ఎకరాలు కొన్నాడు. ప్రభుత్వ రూల్స్ ప్రకారం.. అసైన్డ్ ల్యాండ్ కొనాలంటే ఆ వ్యక్తి స్థానికుడై ఉండాలి. భూమి లేని పేద రైతుఅయిఉండాలి.అదేభూమిపై ఆధారపడి తేనే రీఅసైన్ చేయాలి. కానీ జిందం దేవదాసు ఐటీ రిటర్న్ ఫైల్ చేస్తున్న బడా కాంట్రాక్టర్. అప్పట్లోనే అతడికి నోటీసులు ఇచ్చి కేసు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ అప్పటి తహసీల్దార్ పట్టించుకో కుండా పాస్‌బుక్ జారీ చేశారు. ఎందుకంటే నాటి ప్రభుత్వంలో బలమైన లీడర్లుగా చెలామణి అవడమే. అంతే కాదు నాడు మంత్రిగా ఉన్న కేటీఆర్ సొంత నియోజకవర్గం సిరిసిల్లకు వచ్చినప్పుడల్లా వెంట ఉండే వారు కావడంతో అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారు.ప్రభుత్వ భూములను పట్టా చేయించుకున్నవారిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రధాన అనుచరుడు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేరు కూడా ఉంది. ఆయన భార్య పేరిట ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురంలోని 119/4 సర్వే నంబర్ లో 3.20 ఎకరాల భూమికి లావుణీ పట్టా జారీ అయింది. వెంకటాపు రంలో సర్కార్ భూమిని అసైన్డ్ చేయడానికి అర్హులైన పేదలు, కూలీలు ఎంతో మంది ఉన్నా.. ఎల్లారెడ్డిపేటలో ఉండే బీఆర్ఎస్ లీడర్, ఆర్థికంగా బలంగా ఉన్న ఆగయ్య కుటుంబానికి లావుణీ పట్టా మంజూరు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో గత నెలలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా ధరణి రికార్డుల్లో మార్చేశారు. అదీ మ్యాటర్. సో ఇవన్నీ దొరికినవే. ఇంకా దొరకనివి, దొరకాల్సినవి ఎన్నో ఉన్నాయి.సిరిసిల్ల జిల్లాలో జరిగిన భూ భాగోతాలపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంక్వైరీ చేస్తుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇదే జిల్లాలో దాదాపు 300 నుంచి 500 ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా పట్టాలు చేయించుకున్నారంటున్నారు. ఇంకా తవ్వి తీస్తే మొత్తం 2 వేల ఎకరాల దాకా బయటపడుతుందంటున్నారు. ఇప్పటికే సిరిసిల్ల జిల్లా పెద్దూర్, సర్దాపూర్, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె, అంకుషాపూర్, తాడూర్, లక్ష్మీపూర్, పాపయ్యపల్లె, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లో భూముల హాంఫట్ కథలు బయటికొచ్చాయి.ఇదే మ్యాటర్ పై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా రియాక్ట్ అయ్యారు. సిరిసిల్ల జిల్లాలో పేదల పేరుతో బీఆర్ఎస్ లీడర్లు 2 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేశారన్నారు. ఈ భూములను ఉద్దేశపూర్వకంగానే వందల మంది పేర్లపై అసైన్డ్ భూమిగా నమోదు చేశారని చెప్పారు. సీసీఎల్ఏ ఆఫీస్ నుంచి ప్రత్యేక టీములను సిరిసిల్ల లాండ్ స్కామ్స్ పై ఎంక్వైరీకి పంపిస్తున్నారు.సిద్దిపేటలో దళితులు, పేదలు ఉన్న 484 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిషేధిత జాబితాలో చేర్పించిందన్నారు మంత్రి పొంగులేటి. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో జరిగిన భూ అక్రమాలు, లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి సర్కారు భూములు స్వాధీనం చేసుకుంటామని మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఇందుకోసం మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన సంస్థల్ని ఎంపిక చేయబోతున్నారు.గత ప్రభుత్వ హయాంలో పలు భూములకు సంబంధించి కోర్టుల నుంచి ఆదేశాలు లేకున్నా ఉన్నట్లు సృష్టించి భూములు స్వాధీనం చేసుకున్న వాటిపైనా నజర్ పెడుతున్నారు. మాజీ సైనికుల పేరుతోనూ నకిలీ ఎన్ఓసీలతో స్థలాలు మాయం చేశారన్నారు. సో ఈ భూమి మాకొద్దు అని వాపస్ ఇస్తున్నారంటే గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అంతా అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారుసిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ మంత్రిగా ఉన్న టైంలోనే వేల ఎకరాల్లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ఈనెల 4న పరిశీలించారు. బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి అనుచరులకు వేల ఎకరాల అసైన్డ్ భూములను పట్టాలు చేశారని ఆరోపించారు. కేటీఆర్ హయాంలో పదేళ్లలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు సిట్ ఏర్పాటు చేయాలన్నారు.

## పూలచింత గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఎమ్మిగనూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: పట్టణంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం కర్నూలు జిల్లా ఉపకార్యం నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా నందవరం మండలం పూలచింత గ్రామంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత,అన్ని కులాల సమాన మానవ ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవం..కావున రాష్ట్ర నలమూలల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి కులాలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, గ్రామం ఎంట్రన్స్ నుండి శాంతియుతంగా ర్యాలీ చేపట్టి,విగ్రహావిష్కరణ చేసి, సభ దగ్గరికి వెళ్లి, వక్తలు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి, అంబేద్కర్ అందరివాడు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలను ఐకమత్యం చేసి, అంబేద్కర్ కలలు కన్న రాజ్యం సాధించడం తద్యమని, ప్రశ్నించే తత్వాన్ని, పోరాడే తత్వాన్ని, నేర్పించి రాష్ట్ర వ్యాప్తంగా త్యాగ ఉద్యమాలకు సిద్ధమయ్యే విధంగా బోధిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి చిలకలడోన మాదిగ రత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పురంపోగు సురేష్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ ఇన్చార్జి ఇర్మియా మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకుడు ఈరన్న మాదిగలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలంటే? ఎత్తైన భవనాలు, చుట్టూ ప్రహరీ గోడలు, ఖరీదైన స్కూల్ యూనిఫామ్‌లు కాదు. మానవ జీవితాలను తీర్చిదిద్ది, జాతి భవితను రూపొందించే జీవన నిలయాలు, చైతన్య కేంద్రాలు. మానవీయ విలువల్ని పాదుకొలిపే ఆధునిక దేవాలయాలు. అలాంటి విద్యా విధానాన్ని కేరళలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశాం. అక్టోబర్ 30, 31న కోజికోడ్‌లో కేరళ బాలల సంఘం 7వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సౌహార్ద సందేశకులుగా పాల్గొన్నాం. అక్కడ చదువులే కాదు. ఆటపాటలతో పాటు జీవిత పాఠాలనూ నేర్పుతారు. తరగతి గదుల్లోనే నిజమైన పౌరులను తీర్చిదిద్దుతున్నారు. మంచి వాతావరణం, సారవంతమైన నేలలో నాణ్యమైన విత్తనాలు విత్తితేనే, చక్కటి ఫలాలనిచ్చే వృక్షాలుగా ఎదుగుతాయి. తల్లిని నేల/నీరుగా.. తండ్రిని విత్తనంగా భావిస్తే.. ఉపాధ్యాయుడు సూర్యరశ్మి లాంటివాడు. వీరు ముగ్గురు మాత్రమే చిన్నారులను మంచి పౌరులుగా మలచగలుగుతారు. ఈ ముగ్గురి భాగస్వామ్యంతో నడుస్తున్నదే కేరళ విద్యా వ్యవస్థ.మనిషి తత్వం, ప్రేమతత్వం, సోదరత్వం తోటి వారికి తోడ్పడాలన్న దృఢ సంకల్పంతో ఏర్పడినదే కేరళ బాలల సంఘం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, జాతీయోద్యమ స్ఫూర్తితో కుల, మత, ప్రాంత, భాష లింగ వివక్ష లేని ప్రపంచ శాంతి, ప్రకృతి పర్యావరణ ఎజెండాగా, ఉచిత ఆహారం, బస్సు సౌకర్యం, సంపూర్ణ అక్షరాస్యత దిశగా%ి% బాలల హక్కుల్ని వివరిస్తూ అడుగులు వేసింది. పల్లెల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి భరోసా అయ్యింది. బాలల సంఘం కేరళ మొత్తం విస్తరించింది. 14 జిల్లాలలో 210 ప్రాంతాలలో 2,279 గ్రామాలలో 31,258 యూనిట్లలో 13 లక్షల మంది బాలలతో విస్తరించింది.గౌతమ బుద్ధుని నుండి మహాత్మా గాంధీ వరకు మాంటిస్సోరి నుండి గిజుబాయి వరకు ఎందరో మహనీయుల బాటలో బాలబాలికలను తీర్చిదిద్దుతున్నారు. అక్కడ పెద్దలు పిల్లలతో స్నేహం చేస్తారు. పిల్లలు చెప్పింది శ్రద్ధగా వింటారు. పిల్లల అభిప్రాయాలను తల్లిదండ్రులు, పెద్దలు ఆలకించే సాంప్రదాయం వారి సంస్కృతిలోనే ఉంది. ఆంగ్ల భాషతో పాటు అన్య భాషలు ఎన్ని నేర్చినా.. పాలనలో బోధనలో మాతృభాషపై మమకారం తగ్గలేదు.

విద్యపై విజన్: విద్యపై చేసే ఖర్చులను భావితరాల భవిష్యత్తుకు పునాదిగా చూస్తున్నది కేరళ వామపక్ష ప్రభుత్వం. బడిని బాగు చేయడాన్ని రేపటి పెట్టుబడిగా గుర్తించింది. చదువుల విప్లవం తెచ్చింది. బాల కార్మిక రహిత రాష్ట్రంగా బాల కార్మికుల అక్రమ రవాణాపై పోరాడేందుకు బాలల సంరక్షణ యూనిట్‌ను ఏర్పరిచింది. అక్రమ రవాణా, పిల్లల యాచన, అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చింది. డ్రాపౌట్లు లేకుండా చూసే బాధ్యత చైల్డ్ హెల్ప్ డెస్క్ రెస్క్యూ ఫోర్స్ సహాయం సమన్వయంతో అధికారులు 24 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. కార్మికుల జాడ కోసం వారానికి మూడు రోజులు తనిఖీలు నిర్వహిస్తారు. బాల కార్మికులు కనిపిస్తే విడిపించి యాజమాన్యాలపై కేసులు పెడతారు. పిల్లలు పనిలో కాదు. బడిలో ఉండాలి. బడికి రాని పిల్లలందరూ బాల కార్మికులే. బాల్యం ఒక హక్కు. పిల్లల చదువుల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించి, కేరళ సమాజాన్ని ఒప్పించి "బాల్యం బడిలోనే" ఉండాలని తీర్మానం చేశారు. పాఠశాల మాత్రమే పిల్లలను పట్టించుకునే ఏకైక సంస్థగా గుర్తించింది. పిల్లల సర్వతోముఖ వికాసానికి తగినట్టుగా పాఠశాలలను అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దింది. చదువుతోపాటు ఆటపాటలు, ఆట స్థలాలు లేని స్కూళ్లకు అనుమతులుండవు. ప్రతి పాఠశాలలో పి.ఇ.టి, డ్రామా, స్క్రిప్ట్, డాన్స్ టీచర్ తప్పకుండా ఉండాలి. ఆధునిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. వీటికి సంబంధించిన శిక్షణ తరగతులు, ప్రణాళిక ప్రతి బిడ్డకు ఉపయోగపడేలా చూస్తారు. సమాజం భాగస్వామ్యం కాకుండా కేవలం ప్రభుత్వ కృషి ఫలితాలివ్వదు. అందుకే అన్ని రంగాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు అమలు జరుగుతాయి. విద్యార్థులు ఫెయిల్ అయితే ఉపాధ్యాయులే ఫెయిల్, విద్యా విధానం ఫెయిల్

ఏర్పాటు చేసి యూనిమేషన్, షార్ట్ ఫిలిమ్స్, సైబర్ భద్రత వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనంలో గుడ్డు, వారానికి ఒకరోజు చికెన్ పెడతారు. 3 వేల మంది పిల్లలు ఒకేసారి కలిసి భోజనం చేసే డైనింగ్ హాల్, పేరెంట్స్ విజిటింగ్ హాల్, పెద్ద కిచెన్ వుంటాయి. పరిశుభ్రత విషయంలో పక్కాగా వుంటారు. స్కూల్ ఆవరణలో ఒక ఆకు పడ్డా విద్యార్థులే ఏరి చెత్త బుట్టలో వేస్తారు. ప్రతి స్కూల్లో ఇండోర్ స్టేడియం వుంటుంది. విద్య ఒకటే కాదు. ఏ విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగంలో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించగలిగేలా శిక్షణనిస్తారు. ఒక మాటలో చెప్పాలంటే? ఒక నిరుపేద విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది.

భవితకు బలం బాలల సంఘాలే: పిల్లల సాంస్కృతిక ఉత్సవాలు 'వేనలుంబికల్' (వీధి నాటకాలు) ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో జరుగుతాయి. నాలుగు వేల మంది బాల కళాకారులు 210 బృందాలుగా బాలల సామాజిక సమస్యలపై లక్షలాది మందితో ప్రదర్శనలిచ్చి పెద్దలలో సైతం చైతన్యం కల్పిస్తారు. ఆటపాటల్లో సత్తా చాటుతున్న వారిని చిన్న వయస్సులోనే చేరదీసి ప్రోత్సహిస్తున్నారు. శిక్షణలిచ్చి విశ్వ క్రీడల్లో విజేతలుగా నిలబెడుతున్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులను శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు.

మలయాళంలో బాల సాహిత్య అకాడమీ ఏర్పరిచారు. బాలల రచనలు, ముద్రణలు అక్కడి నుంచి వెలువడతాయి. ప్రతి ఇంట్లో లైబ్రరీ క్యాంపెయిన్ నిర్వహించి పఠనాసక్తిని పెంచుతారు. బాలల కార్యక్రమంలో కుటుంబాలు, పెద్దలు పాల్గొంటారు. రాజ్యాంగ పీఠికను చదివించడం బాలల అసెంబ్లీ, పార్లమెంటు కార్యక్రమాలు, లౌకిక, మానవత్వ, సమతా మమతల పండుగలు, వనభోజనాలు నిర్వహిస్తారు. సూర్యచంద్ర గ్రహణాలు, మూఢనమ్మకాలను సవాల్ చేస్తూ పది వేల మంది పిల్లలు రోడ్ల మీదకొచ్చి గ్రహణాన్ని వీక్షించారు. సైన్స్ వండర్ షోలు, ఒక్క మాటలో చెప్పాలంటే? ఈ ప్రపంచం పిల్లలదే. ఎదగడానికి ఎల్లలు లేవు అన్నట్లుగా విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో కేరళ ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేస్తున్నది.

అందరికీ విద్య, సమాన విద్య, నాణ్యమైన విద్య, ఉచిత విద్యా వెలుగులు అందిస్తున్నప్పటికీ మత శక్తులు మళ్లీ చీకట్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. విజ్ఞాన వెలుగుల్లోనే "మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును" అనే దృక్పథంతో బాలల సంఘాల పిల్లలే పిల్లల్ని, పెద్దల్ని పురోగమన సంస్కృతి వైపు అడుగులు వేయిస్తున్నారు. నవ సమాజం వైపు భవితను నడుపుతున్నారు. మంచి రోజులకు మంచి విధానాలకు కేరళ ఒక తీపి గుర్తు.

కులతో బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో యూపీలోని బృందావనం సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తం విస్తరించడంతో అది పూర్తిగా దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న వ్యక్తి సజీవ దహనమయ్యాడు. కాగా, ప్రమాద సమయంలో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రమాదాన్ని గుర్తించిన బస్సు డ్రైవర్ అప్రమత్తం చేయడంతో వారంతా అందులోనుంచి దిగిపోయారు. అయితే బస్సులో ఉండిపోయిన శీలం దుర్వత్తి మాత్రం మృతిచెందాడు. దీంతో అతని కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయండి

### ఆదిలాబాద్ జిల్లాలో మహిళల ఆందోళన

ఆదిలాబాద్, జనవరి 15 : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి.. ముందు మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న రూ.2500 ఇవ్వాలంటూ మహిళలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ పండుగనూ సంతోషంగా జరుపుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటూ ముగ్గులు వేసి నిరసన తెలిపారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణలక్ష్మి, తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, రైతు కులీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే అన్ని పండుగలను సంతోషంగా జరుపుకునేవాళ్లమని చెప్పారు. మళ్లీ కేసీఆరే రావలని ముక్త కంఠంతో చెప్పారు.

## నిజామాబాద్‌లో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు

నిజామాబాద్,జనవరి 15 : నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలవడం స్థానికంగాకలకలం రేపింది.ఎన్నికలసందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వాల్ పోస్టర్లలో ప్రస్తావిస్తూ ఓటర్లు నిలదీశారు. రూపాయికి వైద్యం ఎక్కడ? యువతకు ఉపాధి ఎక్కడ, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు ఇల్లు ఎక్కడ? అంటూ నిలదీశారు. ఆర్మూర్ నియోజకర్గంతోపాటు నందిపేట్ మండలంలో సైతం పోస్టర్లు అంటించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# భూభాగోతాలకు చెక్...

వరంగల్, డిసెంబర్ 31, : భూ సమస్యల పరిష్కారం, భూముల పరిరక్షణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఈ పోర్టల్ ద్వారానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే ధరణి కారణంగా చాలా మంది భూముల నమోదులో పొరపాట్లు జరిగాయి. ఎక్కువ తక్కువ భూములు నమోదయ్యాయి. సాగులో లేని భూములను కూడా సాగు భూములుగా చూపించారు. దీంతో రైతులు అధికారుల చుట్టూ ఏళ్లుగా తిరుగుతున్నారు. సీసీఎల్ఏ కొన్ని సమస్యలు పరిష్కరించినా.. ఇప్పటికీ కలెక్టర్ల వద్ద వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక చాలా ప్రభుత్వ భూములు నాయకుల పేరిట పట్టాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో భూ అక్రమాలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా భూ భారతి చట్టం అమలు చేయాలని నిర్ణయించింది. ఇటీవలే అసెంబ్లీ, శాసన మండలిలో బిల్లు ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. గవర్నర్ ఆమోదించగానే చట్టంగా మారుతుంది. అయితే కొందరు అధికారుల తీరుతో భూ రికార్డుల్లో తప్పులు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. లంచాలకు ఆశపడి, ప్రభుత్వ పెద్దల మాటలు విని, బెదిరింపులకు భయపడి ఇతర కారణాలతో కొందరు అధికారులు రికార్డులు మారుస్తున్నారు. ఈ క్రమంలో భూ వివాదాలు పెరుగుతున్నాయి. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టంతో భూ సమస్యలకు చెక్ పెట్టాలని భావిస్తోంది.భూ భారతి చట్టాని రాష్ట్ర రెవెన్యూ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. అయినా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. భూముల వివరాలు తప్పుగా నమోదు చేసే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చట్టంలో నిబంధన పొందుపరిచారు. ఏ అధికారి స్థాయిలో తప్పు జరిగితే ఆ అధికారిపైనే చర్యలు తీసుకునేలా చట్టం ఉంది. అవసరమైతే ఆ అధికారిని ఉద్యోగం నుంచి తొలగించేలా నిబంధన చేర్చారు. ఇందుకు ఐఏఎస్ ఆఫీసర్లు కూడా అతీతులు కాదని సెక్రటేరియేట్ వర్గాలు తెలిపాయి.ఇక భూ సమస్యలను చాలా వరకు గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో వీఆర్వోల స్థానంలో జే ఆర్వోలను నియమించాలని నిర్ణయిం చింది. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక జేఆర్వో ఉంటారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగా జేఆర్వో వ్యవస్థను తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా4 11 వేల మందిని నియమించేలా కసరత్తు చేస్తోంది

## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 15: తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు.

## గాలిపటం ఎగురవేస్తూ

### బిల్డింగ్‌పై నుంచి ఒకరి మృతి

యాదాద్రి భువనగిరి, జనవరి 15 : సంక్రాంతి పండగ పూట కొన్ని కుటుంబాల్లో విషాయాలు చోటుచేసుకుంటున్నాయి. గాలిపటాలు ఎగరవేయాలని యువకుల అత్యుత్సాహాలు ప్రమాదాలను కొనితెచ్చుస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పండుగపూట విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గాలిపటం ఎగురవేస్తూ నరేందర్ అనే వ్యక్తి బిల్డింగ్ పైనుంచి జారిపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నరేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, గాలిపటాలు ఎగరవేసేటప్పుడు కింది జాగ్రతత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆదాయం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్




### మార్చిలోగా రూ.10 వేల కోట్లకు కసరత్తు

అమరావతి : ఆదాయాన్ని పెంచుకునేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగామార్చి నెలాఖరుకు కనీసం పదివేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రిజర్వ్‌బ్యాంకు, కాగ్, అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం అధికారులు వెలువరిస్తున్న గణాంకాలు కూడా ఇదే అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. సొంత పన్నుల ఆదాయం పడిపోవడం, కేంద్రం నుంచి కూడా నిధుల రాబడి తగ్గిపోవడం వంటి కారణాలతో ఎక్కువగా అప్పులపైనే ఆధారపడాల్సి వస్తోంది. మరోవైపు ఖజానాకు వాస్తవంగా రావాల్సిన ఆదాయం కూడా తగ్గుతోందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. దీంతో బకాయిలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆర్థికశాఖ నిర్ణయించింది. రాష్ట్ర ఖజానాకు వాస్తవంగా రావాల్సిన నిధుల్లో ఎక్కువగా అమ్మకపు పన్ను, జిఎస్‌టి, గనులు, విద్యుత్ బకాయిలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు వంటి శాఖల నుంచే బకాయిలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఒక్క గనుల శాఖ నుంచే నాలుగు వేల కోట్ల వరకు ఆదాయం రావాల్సి ఉందని ఆర్థికశాఖ అధికారి ఒకరు చెప్పారు. లీజు నిధులే కాకుండా, రాయల్టీ, ఇతర వసూళ్లలో కూడా లోటు కనిపిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే పాత లెక్కలను వెలికితీసి బకాయిలుగా ఉన్న మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని నిర్ణయించినట్లు ఒక అధికారి వెల్లడించారు. ఇదే సమయంలో పెద్ద మొత్తంలో విద్యుత్ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్ల శాఖలో కూడా ఆదాయం తగ్గిందని చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖకు రాకుండానే క్షేత్రస్థాయిలోనే ఒప్పందాలు జరిగిపోతున్నాయని, అందుకే ఆదాయానికి భారీగా గండిపడుతోందని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.కేంద్రం నుంచి 30 వేల కోట్లు రావాల్సి ఉండగా, కేవలం ఇప్పటివరకు పది వేల కోట్లు మాత్రమే రావడంపైనా ఆర్థికశాఖ దృష్టి సారిస్తోంది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని కనీసంగా పది వేలకోట్ల రూపాయలను మార్చి లోగా సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన ఒక సమీక్షలో కూడా ఇదే దిశా నిర్ధేశం చేసినట్లు తెలిసింది.

## విద్యామండలి కీలక ప్రకటన విడుదల

### టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు, మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 15 : తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## నిషేధించినా ఆగని చైనా మంజా విక్రయాలు

### చైనా మాంజాతో ఇద్దరికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్,జనవరి 15 : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. చైనా మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. తాజాగా కామారెడ్డిలోని రామారెడ్డిలో బైక్‌పై వెళ్తున్న జావెద్ అనే వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జావెద్ సైలన్ బాబా కాలనీకి చెందిన వాసిగా గుర్తించారు. మరో ఘటనలో హైదరాబాదర్‌లోని నారాయణగూడ పీఎస్ లిమిట్స్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌గా పని చేస్తున్న శివరాజ్ విధులు ముగించుకొని నారాయణగూడ ఫ్లైఓవర్ నుంచి దిగుతుండగా చైనా మాంజా మెడకు చుట్టుకుకోవడంతో కొంత మేర చర్మం చీలిపోయింది. క్షతగాత్రుడిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

1ఇ%6), స్మృతి మంధాన (135 పరుగులుబీ 80 బంతుల్లోబీ 12%ఇ4, 7ఇ%6) సెంచరీల మోత మోగించారు. రిచా ఘోష్ (59 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ, ఫ్రెయా, జార్జియానా తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక వన్డే చరిత్రలో భారత్? మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్ కాగా, ఓవరాల్?గా ఈ రికార్డు న్యూజిలాండ్ పేరిట ఉంది. 2018లో డబ్లిన్ వేదికగా ఐర్లాండ్?పై కివీస్ మహిళల జట్టు 491-4 స్కోర్ నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో ఇదే అత్యధిక స్కోర్.టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా మొదటి ఓవర్ నుంచే బాదడం ప్రారంభించింది. ఓపెనర్లు స్మృతి, ప్రతీక బౌలరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. వీళ్ల దూకుడుకు 12 ఓవర్లలోనే జట్టు స్కోర్ 100 దాటింది. స్మృతి-ప్రతీక జోడీ జోరుకు ఐర్లాండ్ బౌలింగ్ తేలిపోయింది. ఈ క్రమంలోనే స్మృతి 70 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసింది. భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన మహిళా క్రికెటర్?గానూ రికార్డు సాధించింది. సెంచరీ తర్వాత దూకుడుగా ఆడిన స్మృతి క్యాచౌట్?గా పెవిలియన్ చేరింది. దీంతో 233 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. ఈ జోడీ జోడీ కేవలం 26.4 ఓవర్లలోనే 233 పరుగులు జోడించడం విశేషం. ఆ తర్వాక కూడా జోరు పెంచింది. ఈ క్రమంలోనే కెరీర్?లో తొలి వన్డే సెంచరీ అందుకుంది. సెంచరీ తర్వాత మరింత దూకుడుగా ఆడుతూ 27 బంతుల్లోనే మరో 50 పరుగులు చేసింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన రిచా సైతం రఫ్ఫాడించడం వల్ల టీమ్ఇండియా తొలిసారి 400 పరుగుల మార్క్ క్రాస్ చేసింది.





# స్మృతి ఫాస్టెస్ట్ సెంచరీ..



మూడో వన్డేలో టీమ్ఇండియా కెప్టెన్ స్మృతి మంధాన అదరగొట్టింది. సూపర్ ఫాస్ట్ సెంచరీతో చెలరేగి ఆడింది. వన్డేల్లో తక్కువ బంతుల్లోనే శతకం బాదిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 70 బంతుల్లో 100 పరుగులు చేసి, అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత మహిళా క్రికెటర్?గా రికార్డుకెక్కింది. ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడో వన్డే సందర్భంగా స్మృతి మంధాన ఈ ఘనతను సాధించింది. అంతేకాకుండా ఇదే మ్యాచ్ లో తన ధనాధన్ ఇన్నింగ్ తో మరిన్ని అరుదైన రికార్డులను కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో పది సెంచరీలు సాధించిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా, మొత్తంగా నాలుగో ప్లేయర్‌గా ఘనత సాధించింది. వన్డే ఫార్మాట్ లో మిథాలీ రాజ్ తర్వాత.. 500ం బౌండరీలు బాదిన రెండో భారత మహిళా బ్యాటర్‌గా నిలిచింది. మహిళల వన్డే క్రికెట్ లో అత్యధిక సిక్స్ లు(52) బాదిన ప్లేయర్ గానూ హర్మన్ ప్రీత్ కౌర్ తో సమంగా నిలిచింది. ఓవరాల్ గా అత్యధిక సిక్స్ ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. ఇందులో వెస్టిండీస్ ఆల్ రౌండర్ డియాంద్ర డాటిన్ 89 సిక్స లతో అగ్రస్థానంలో ఉంది.ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఐర్లాండ్ మహిళా క్రికెట్ జట్టు.. ప్రస్తుతం భారత్ లో పర్యటిస్తోంది.

ప్రస్తుతం జరుగుతోన్న మూడు వన్డేల సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ దూరమైంది. దీంతో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సారథ్య బాధ్యతలు స్వీకరించింది. ఈ క్రమంలోనే కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ స్మృతి అదిరే ప్రదర్శన చూపుతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డేలు గెలిచిన టీమిండియా.. సిరీస్‌ను 2-0తో దక్కించుకుంది. ఈ రెండు మ్యాచ్‌లలో స్మృతి మంధాన వరుసగా 41, 73 పరుగులు చేసింది. జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించింది. ఇప్పుడు తాజాగా జరుగుతోన్న మూడో వన్డేలోనూ స్మృతి తన ఫామ్‌ను కొనసాగించింది. 70 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుంది. ఉమెన్ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన తొలి భారత క్రికెటర్ గా నిలిచింది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 80 బంతులు ఎదుర్కొన్న స్మృతి.. 12 ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 135 పరుగులు చేసింది. ఇక ఐర్లాండ్ బౌలర్ ఓర్లా ప్రెండెర్‌గాస్ట్ బౌలింగ్‌లో అవా కానింగ్‌కు క్యాచ్ ఇచ్చి స్మృతి ఔట్ అయింది.

వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన భారత మహిళా ప్లేయర్లు

1. స్మృతి మంధాన- ఐర్లాండ్‌పై- రాజ్‌కోట్(2025)- 70 బంతుల్లో సెంచరీ
2.హర్మన్‌ప్రీత్ కౌర్- సౌతాఫ్రికాపై- బెంగళూరు(2024)- 87 బంతుల్లో సెంచరీ
3. హర్మన్‌ప్రీత్ కౌర్- ఆస్ట్రేలియాపై- డెర్బీ(2017)- 90 బంతుల్లో సెంచరీ
4. జెమీమా రోడ్రిగ్స్- ఐర్లాండ్ పై - రాజ్‌కోట్(2025)- 90 బంతుల్లో సెంచరీ
5. హర్లీన్ డియోల్- వెస్టిండీస్‌పై- వడోదర(2024)- 98 బంతుల్లో సంచరీ

వన్డేల్లో అత్యధిక శతకాలు బాదిన మహిళా క్రికెటర్లు

మెగ్ లానింగ్- 15, సుజీ బేట్స్- 13, టామీ బీమౌంట్- 10, స్మృతి మంధాన- 10, చమరి ఆటపట్టు- 9, చార్లెట్ ఎడ్‌వర్డ్స్- 9, నాట్ సీవర్ బ్రంట్- 9.

తిరిగొచ్చేసా, ఏదో ఫ్లోలో అనేశాం. చెప్పింది చేసేస్తామా ఏంటి" అని అంటున్నాడు ఇప్పుడా క్రికెటర్. అలా తాజాగా తన రిటైర్మెంట్ డెసిషన్ పై యూటర్న్ తీసుకున్నాడు. అతడు మరెవరో కాదు పాకిస్థాన్ పేస్ సెన్సేషన్ ఇహ్సానుల్లా. రీసెంట్ గా జరిగిన పీఎస్ఎల్-10 డ్రాఫ్ట్‌లో ఏ ఫ్రాంఛైజీ కూడా తనను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోవడంతో 22 ఏళ్ల ఇహ్సానుల్లా జనవరి 14న ఆవేదనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇష్టమొచ్చినట్లు పీఎస్ఎల్ ఫ్రాంఛైజీలపై మండిపడ్డాడు. తనకు ఫ్రాంఛైజీల నుంచి సరైన గుర్తింపు, గౌరవం దక్కలేదని.. ఇకపై ఎప్పటికీ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడనని అన్నాడు. కానీ తాజాగా ఇప్పుడు తన మాటలను వెనక్కితీసుకుంటున్నట్లు పేర్కొన్నాడు ఇహ్సానుల్లా. ఎమోషనల్ లో బాధతో అలా మాట్లాడానని చెప్పిన అతడు, ప్రతిఒక్కరికీ క్షమాపణలు చెప్పాడు. రిటైర్మెంట్ ఇవ్వాలని నాకు ఎలాంటి ఆలోచన లేదు. ఎమోషన్ లో నిన్న అలా ప్రకటించేశాను. పీఎస్ఎల్ డ్రాఫ్ట్ లో నన్ను ఎవరూ తీసుకోకపోయేసరికి నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ, నా హెడ్ తో గొడవ అయింది. ఆ ఫ్రస్టేషన్ లోనే రిటైర్మెంట్ చేస్తున్నానని అన్నాను. తప్పైపోయింది క్షమించండి." అని పేర్కొన్నాడు. తమ మాజీ ఫ్రాంఛైజీ ముల్తాన్ సుల్తాన్స్ మరో అవకాశం ఇస్తే, పీఎస్ఎల్ ఆడుతానని ఆశాభావం వ్యక్తం చేశాడు ఇహ్సానుల్లా. భవిష్యత్ లో తన సేవలు ఎప్పుడు కావాలన్నా, అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించాడు. కాగా, ఇహ్సానుల్లా పీఎస్ఎల్ 2023లో అద్భుతంగా రాణించాడు. తన ఫ్రాంఛైజీ ఫైనల్ కు అర్హత సాధించడంలో కీలకంగా వ్యవహరించాడు. 7.59 ఎకనామీతో 22 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్నాడు. తన అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ జట్టుకు కూడా ఎంపికయ్యాడు. ఐదు వైట్ బాల్ మ్యాచెస్ ఆడాడు. 2023లోనే న్యూజిలాండ్ పై హోమ్ సిరీస్ కూడా ఆడాడు. కానీ గాయం వల్ల సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీంతో అతడు జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలోనే పీఎస్ లోని ఫ్రాంఛైజీలు కూడా అతడిని పక్కనపెట్టాయి. ఎవరూ కూడా కొనుగోలు చేయలేదు.



# ఛాంపియన్స్ ట్రోఫీ?లో సంజూకు నో ఛాన్స్!



ఈ ఏడాదికిగానూ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ టీమ్ఇండియా తుది జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం జనవరి 12 కల్లా ప్రకటించాల్సింది. కానీ, టీమ్ఇండియా కోరిక మేరకు ఈ వారంతం వరకు టైమ్? ఇచ్చింది. అప్పుడు టీమ్‌ను వెల్లడించినప్పటికీ ఫిబ్రవరి 13 వరకు ఏదైనా మార్పులు ఉంటే చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అయితే జనవరి 19న బీసీసీఐ సెలక్టర్లందరూ స్క్వాడ్‌ను వెల్లడిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి సంజు శాంసన్‌పైనా పడింది. చివరిసారిగా వన్డేలో (సౌతాఫ్రికాపై) సెంచరీ సాధించి మంచి ఊపుమీద ఉన్నాడు ఈ స్టార్ క్రికెటర్?. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తనను ఫస్ట్? ప్రిఫరెన్స్?గా భావించట్లేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. అసలు తనను కనీసం స్క్వాడ్‌లోనైనా తీసుకునే అవకాశం రాకపోవచ్చునేది వారి మాట. ఇదిలా ఉండగా, రెగ్యులర్ వికెట్ కీపర్‌గా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ జట్టులో ఉండటం ఖాయమే అని అనిపిస్తోంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు రెస్ట్? ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీ కల్లా రెడీగా ఉండేలా చూస్తారని తెలుస్తోంది. గత వన్డే ప్రపంచ కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. కానీ, ఈసారి మాత్రం తనను స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే తీసుకొనే అవకాశం ఉంది. అందుకే పంత్‌కు బ్యాకప్‌గా ఎవరిని ఎంచుకుంటారనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆ పొజిషన్ కోసం ముగ్గురు రెడీగా ఉన్నారు. వారిలో సంజు శాంసన్‌తో పాటు ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో ఇషాన్ కిషన్ అదరగొట్టేయడంతో బీసీసీఐ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. మరోవైపు సంజు కూడా ఏమాత్రం తక్కువగా ఆడలేదు. అంతర్జాతీయ మ్యాచుల్లోనూ భారీగా పరుగులు సాధించి సిద్ధమని చెప్పకనే చెప్పాడు. అయితే, మేనేజ్‌మెంట్ మాత్రం సంజును కేవలం టీ20 ప్లేయర్‌గానూ చూస్తోందనే వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గతేడాది పొట్టి ఫార్మాట్‌లో మూడు సెంచరీలు బాదేశాడు. ధ్రువ్ జురెల్ ఇప్పటివరకు వన్డే అరంగేట్రం చేయలేదు. ఐసీసీ టోర్నీకి అతడిని ఎంపిక చేసే అవకాశాలు దాదాపు లేనట్లే. ఇక ఈ ముగ్గురిలో ఇషాన్‌నే పంత్‌కు బ్యాకప్‌గా తీసుకుంటారని క్రీడా పండితుల విశ్లేషణ.

## జకోవిచ్ మరోసారి అదిరే ప్రదర్శన

సెర్బియా స్టార్ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ మరోసారి అదిరే ప్రదర్శన చేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. రెండో రౌండ్‌లో పోర్చుగల్ ప్లేయర్ జైమీ ఫరియాపై విజయం సాధించాడు. 6-1, 6-7 (4), 6-3, 6-2 తేడాతో గెలుపొందాడు. కాగా, జకోవిచ్ మూడో రౌండ్‌లో థామస్ మచాక్‌తో తలపడనున్నాడు. నొవాక్ జకోవిచ్ ఈ క్రమంలోనే 'ఓపెన్ ఎరా' ప్రొఫెషనల్ టెన్నిస్‌లో ఓ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ 429 మ్యాచులు ఆడి.. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పుడా రికార్డును జకోవిచ్ బ్రేక్ చేశాడు. ఫెదరర్ 429 మ్యాచులు ఆడితే.. జకోవిచ్ తాజాగా 430 మ్యాచ్‌లు కంప్లీట్ చేసుకున్నాడు. కాగా, ఇప్పటివరకు జకోవిచ్ 24 గ్రాండ్‌స్లామ్‌లను టైటిల్ ను ముద్దాడు. ఇందులో 10 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండగా, 3 ఫ్రెంచ్ ఓపెన్, 7 వింబుల్డెన్, 4 యూఎస్ ఓపెన్‌లు కూడా ఉన్నాయి. ఈ సారి ఎలాగైనా మళ్లీ విజయం సాధించి కెరీర్ లో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ ను ఖాతాలో వేసుకోవాలని పట్టుదలతో ఉన్నాడు జకోవిచ్. రెండో రౌండ్ లో గెలవడం సహా ఫెదరర్ అత్యధిక మ్యాచుల రికార్డును బ్రేక్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశాడు జకోవిచ్. "టెన్నిస్ ఆడటాన్ని ప్రేమిస్తాను. పోటీని మరింత ఆస్వాదిస్తాను.

# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ాఖజమష్త్రవజఱఅవమ్ఖ% అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరీకి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత



ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ బుధవారం తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

# దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

# సినిమా



# పొంగల్ స్పెషల్...జైలర్-2 టీజర్ రిలీజ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

# కరీంనగర్ ఆలయాలను సందర్శించిన బ్రహ్మానందం



టాలీవుడ్ కమెడియన్ బ్రహ్మానందం సంక్రాంతి పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు బ్రహ్మానందం. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు బ్రహ్మానందంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిన్న జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బ్రహ్మానందం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇక ఇవాళ గిద్దెపేరుమాండ్ల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ పూజారి శంకర శర్మ.. బ్రహ్మానందం చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కరీంనగర్‌లోని తమ బంధువుల ఇంటికి.. సంక్రాంతి పండుగకు వచ్చినట్లు బ్రహ్మానందం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూడా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా ఆలయాల్లో బ్రహ్మానందం కనిపించే సరికి స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్రహ్మానందంతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు కరీంనగర్ వాసులు ఆసక్తి చూపారు.

# 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటీకి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.

## వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు




EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.